సాక్షి 24|7

జయశంకర్ భూపాలపల్లి

సోమవారం
1-1-2018

పోటెత్తారు..

- వివరాలు 9లో▸



తల్లుల గద్దెల వద్ద భక్తులు

విద్యార్థుల మధ్య కేక్ కట్ చేస్తున్న స్పీకర్ మధుసూదనాచారి



కంకవనంపై కత్తి

- జాతర పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- అంతరించిపోతున్న కంక వనాలు
- చోద్యం చూస్తున్న అటవీ అధికారులు
- నీరుగారుతున్న 'హరితహారం' లక్ష్యం



- వివరాలు 10లో▸

హ్యాపీ న్యూ ఇయర్

- మైనార్టీ గురుకులంలో స్పీకర్ నూతన సంవత్సర వేడుకలు
- హాస్టల్‌లోనే రాత్రి బస, విద్యార్థులతో కేక్ కటింగ్

భూపాలపల్లి అర్బన్:

శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆదివారం రాత్రి బస చేసి 2018 నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులతో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుంచి కారల్‌మార్క్స్ కాలనీలోని గురుకుల పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో

- మిగతా 2లో▸



హ్యాపీ న్యూ ఇయర్






విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి



గురుకుల పాఠశాలలో నిద్రిస్తున్న స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

▶మొదటిపేజీ తరువాయి

కలిసి భోజనం చేసి పడుకున్నారు. రాత్రి 12 గంటలకు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నగరపంచాయతీ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణ రవి, వైస్ చైర్మేన్ గణపతి, టీఆర్ఎస్ నాయకులు సాంబమూర్తి, సంపత్, రమేష్, మీరాభాయి, అనిల్, రవీందర్‌రెడ్డి, భాస్కర్, మైనార్టీ సంక్షేమశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, అక్బర్, మహ్మద్ అలీమ్‌ఖాన్, మహ్మద్ జానీ పాల్గొన్నారు.









వేతనాలు ఇవ్వకుంటే
ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయిస్తా

- బిల్ట్ సీఈఓను హెచ్చరించిన ఎంపీ సీతారాం నాయక్
- జనవరి 6న డిప్యూటీ సీఎంతో చర్చలు ?


ఎంపీ సీతారాంనాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, మహిళలు

మంగపేట: బిల్ట్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని లేనట్లయితే యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయిస్తానని బిల్ట్ సీఈఓ నిహార్ అగర్వాల్‌ను మహబూబాబాద్ ఎంపీ సీతారాం నాయక్ ఆదివారం హెచ్చరించారు. బిల్ట్ కార్మికుల సమస్యపై రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యురాలు ఉప్పుటూరి లలితమ్మ ఆధ్వర్యంలో కార్మికులు, జేఏసీ నాయకులు, కార్మికుల కుటుంబ సభ్యులు ఎంపీ సీతారాం నాయక్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గత మూడేళ్లుగా బిల్ట్ సమస్యతోపాటు పెండింగ్ వేతనాలు చెల్లించే విషయంలో యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరిని, దీంతో కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు. స్పందించిన ఆయన బిల్ట్ సీఈఓకు ఫోన్ చేసి మూడేళ్లుగా కార్మికులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ఆనాడు 1/70 యాక్టు నిబంధనలు ఉన్నప్పటికీ 500 ఎకరాల ప్రభుత్వ భూమిని సంస్థకు అప్పగించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ ప్రాంతంలోని వనరులను, కార్మికుల శ్రమను దోచుకుని ఫ్యాక్టరీపై వేల కోట్లు సంపాదించి నేడు కార్మికులను విస్మరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్మికులకు భరోసా ఇవ్వని పక్షంలో యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయిస్తానని హెచ్చరించారు. ఎంపీని కలిసిన వారిలో జేఏసీ నాయకులు పాకనాటి వెంకట్‌రెడ్డి, పప్పు వెంకట్‌రెడ్డి, కుర్బాన్‌అలీ, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, సుభాష్, రేగూరి రాజిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

6న డిప్యూటీ సీఎం సమక్షంలో చర్చలు ?

బిల్ట్ సమస్య, కార్మికుల పెండింగ్ వేతనాల విషయమై జనవరి 1న నిర్వహించాల్సిన సమావేశం జనవరి 6న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి సమక్షంలో బిల్ట్ సీఈఓ, కార్మిక శాఖ అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీ, జేఏసీ నాయకులతో నిర్వహించనున్నట్లు తెలిసింది.

డేంజర్.. యమ డేంజర్


ప్రధాన రహదారిపై డేంజర్ జోన్‌ను తలపిస్తున్న గుంత

ములుగు: మేడారం పరిసరాల్లోని కొంగలమడుగు నుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లే దారిలో బీటీ రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత డేంజర్ జోన్‌ను తలపిస్తోంది. మరో 20 రోజుల్లో మేడారం పరిసరాలు మహాజాతర సందర్భంగా కిక్కిరిసిపోనున్నాయి. భక్తుల రద్దీ ఎక్కువైన సమయంలో అధికారులు చింతల్‌క్రాస్ నుంచి పడిగాపూర్ మీదుగా కొంగలమడుగు పక్క నుంచి ఈ దారి గుండా ఆర్టీసీ షటిల్ సర్వీసులు నడిపిస్తారు. దీంతోపాటు తాడ్వాయి మీదుగా ఆర్టీసీ బస్సుల ద్వారా వచ్చే భక్తులు సైతం బస్టాండ్‌లో దిగి మేడారం ఊరికి వెనెక భాగంలో ఉన్న ఈ దారి గుండా కాలినడకన వెళ్లి జంపన్నవాగుకు చేరుకుంటారు. ఇలాంటి ప్రధానదారిపై ఇంత పెద్ద గుంత ఉన్నా.. అధికారులు ఇప్పటి వరకు తగిన చర్య తీసుకోలేదు. భక్తుల సౌకర్యార్థం గుంతను పూడ్చి తగిన ఏర్పాట్లు చేయాలని మేడారంవాసులు, భక్తులు సూచిస్తున్నారు.

కొత్త ఏడాదిలో మరిన్ని విజయాలు

సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): సింగరేణి పరిశ్రమలో నూతన సంవత్సరంలో మరిన్ని విజయాలను సాధించి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటం జరుగుతుందని ఆ సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ అన్నారు. సింగరేణి ప్రగతి పథంలో కీలకపాత్ర పోషిస్తున్న అధికారులు, కార్మికులు వారికి వెన్నుదన్నుగా నిలిచి సహకరిస్తున్న వారి కుటుంబీకులకు నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గడచిన 3 ఏళ్లలో సగటున 7 శాతం వృద్ధి రేటుతో పురోగమిస్తుందని, అదేవిధంగా సంక్షేమంలో కూడా మునుపెన్నడూ లేనివిధంగా అనేక కార్యక్రమాలను అమలు చేశామన్నారు. గత మూడేళ్లలో అత్యధిక లాభాలు ఆర్జించామని, అదే ఒరవడిని కొనసాగిస్తూ మార్చి నాటికి సంస్థ నిర్ధేశించిన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

డిజిటల్ లావాదేవీల్లో జిల్లాకు మూడో స్థానం

- సీఎస్‌సీ టీమ్‌కు నగదు పురస్కారం
- టీ–వ్యాలెట్‌లో అత్యధిక రిజిస్ట్రేషన్లు చేసిన హరికృష్ణ


నగదు ప్రోత్సహకాన్ని అందుకుంటున్న సీఎస్సీ సభ్యుడు

భూపాలపల్లి అర్బన్: కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ లావాదేవీలను వినియోగించుకోవడంలో రాష్ట్రంలోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడో స్థానంలో నిలించింది. శనివారం హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ అడిటోరియంలో జరిగిన తెలంగాణ యువ నిర్మాణ్ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ ఆధ్వర్యంలో ఈఎస్‌డీ కమిషనర్ జీటీ వెంకటేశ్వర్ రావు సీఎస్సీ టీం సభ్యులకు రూ.15 వేల నగదు పురస్కారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ వ్యాలెట్ ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో స్థానిక మీసేవా నిర్వహకులు బేతోజు హరికృష్ణ 6,976 ఖాతాలను తెరిపించి దీనిపై అవగాహన కల్పించారు. హరికృష్ణ అత్యధిక ఖాతాలు తెరిపించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారు. సీఎస్సీ సొసైటీ సభ్యులు శ్రీనివాస్, మారెల్ల వెంకటేశ్వర్లు, మహేందర్, మారేన రాజు, సందాన్, రమేష్, బిమయ్య, కిరణ్, ప్రవీణ్, రాంచందర్‌ను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో భూగర్భ, జలవనరుల కార్పొరేషన్ చైర్మన్ వి.ప్రకాశ్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, యూఐసీ డైరెక్టర్ వెంకటరమణారెడ్డి, సీఎస్సీ ఉపాధ్యక్షుడు రాజ్‌కిషోర్, భూపాలపల్లి ఈడీఎం శ్రీకాంత్‌ను అభినందించారు.

తాగునీటి కష్టాలు తీరేదెప్పుడో.. ?


శంకరాజుపల్లి ప్రధాన రోడ్డుపై బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు


పాడైపోయిన బోరు వద్ద పడిగాపులు కాస్తున్న గ్రామస్తులు

ప్రధాన రోడ్డు, బోర్ల వద్ద నిరసనలు

ఏటూరునాగారం: మండలంలోని శంకరాజుపల్లిలో నివాసముంటున్న దళిత కాలనీల ప్రజలు తాగునీటి కోసం ప్రజలు తండ్లాడుతున్నారు. కాలనీల్లో ఉన్న చేతిపంపు, తాగునీటి నల్లాల కోసం వేసి ఉన్న బోరుమోటార్లు పాడైపోయి తాగునీటి ఎద్దడి నెలకొంది. దీంతో ఆ కాలనీల ప్రజలు శంకరాజుపల్లిలో గ్రామపంచాయతీ భవనం ఎదుట ప్రధాన రోడ్డుపై బైఠాయించి ఖాళీ బిందెలు, బకెట్లతో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కందకట్ల లింగమూర్తి, కుర్మ శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత కాలనీల్లోని బోర్లు, చేతిపంపులు చెడిపోవడంతో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ఎన్నిసార్లు చెప్పినా పంచాయతీ అధికారులు, సర్పంచ్ పట్టించుకోవడం లేదని వాపోయారు. గ్రామ పంచాయతీలో నిధులున్నా కూడా ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా తాగునీటి సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో ఆత్కూరి లక్ష్మి, ఆత్కూరి సమ్మక్క, పోషాలు, జానకితోపాటు మహిళలు పాల్గొన్నారు.

సోమవారం । జనవరి । 1 । 2018 సాక్షి

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి .

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు–	ఖాళీ లేవు
రూ.100 గదులు–	ఖాళీ లేవు
రూ.500 గదులు–	ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

2017 రెండో ప్రపంచ యుద్ధా కాలన్ని తలపించింది

కేయూ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

కాజీపేట అర్బన్: 2017 సంవత్సరం రెండో ప్రపంచ యుద్ధా కాలన్ని తలపించిందని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.లక్ష్మి నారాయణ అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని మాజీ మంత్రి టి.పురుషోత్తమ రావు నివాసంలో ఆదివారం తెలంగాణ జన వేదిక కన్వీనర్ తక్కళపల్లి రాము అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో లక్ష్మి నారాయణ పాల్గొని మాట్లాడారు. '2017 పరిణామాలు–ప్రభావాలు' అంశంపై నిర్వహించిన సదస్సుకు లక్ష్మినారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారత్–చైనా, పాకిస్తాన్–భారత్ మధ్య సంబంధాలు తెగిపోయేలా పలు సంఘటనలు ఈ సంవత్సరంలో చోటు చేసుకున్నాయన్నారు. ఈ దేశాల మధ్య కోల్డ్ వార్ జరిగేందుకు పలు పరిణామాల కారణమయ్యాయన్నారు. డాక్టర్ కొట్టె భాస్కర్, సాంబయ్య, ఆకుతోట శ్రీనివాస్, నాగభూషణం, చంద్రమౌళి, రమేష్ పాల్గొన్నారు.



పాడి-పంట

తెగుళ్లు.. నివారణ చర్యలు

ఈ వారం వ్యవసాయ సూచనలు

శనగ : ర బీలో విత్తిన శనగ పంటలో ఎండు తెగులు, కాయ తొలుచు పురుగు ఉధృతిని గమనించడమైనది.

శనగ పచ్చ పురుగు:

- ఈ పురుగు మొగ్గ పూత, పిందె దశలలో ఎక్కువగా ఆశిస్తుంది.
- తల్లి పురుగు లేత చిగుళ్లపై, పూ మొగ్గలపై, లేత పిందెలపై విడివిడిగా లేత పసుపు రంగు గుడ్లని పెడుతుంది. నార పురుగులు మొగ్గల్ని గోకి తింటూ తరువాత దశలో మొగ్గల్ని తొలిచి కాయలోకి తలను చొప్పించి మిగిలిన శరీరాన్ని బయటుంచి లోపల గింజలను తిని డొల్ల చేస్తాయి. పురుగు తిన్న కాయకి గుండ్రటి రంధ్రాలు కనిపిస్తాయి.
- ఈ పురుగు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు, లేదా క్వినాల్‌ఫాస్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇండాక్సికార్బ్ 1 మి.లీ లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇండాక్సికార్బ్ 1 మి.లీ లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఎండు తెగులు..

ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. మొక్క అన్ని దశలలోనూ వ్యాపించినా, కాయ దశలో ఎక్కువగా ప్రభావితమగును.

- తెగులు సోకిన మొక్కల ఆకులు వడలిపోయి, పసుపు రంగులోకి మారి రాలిపోవును. తెగులు వచ్చిన మొక్కలు అక్కడక్కడ గుంపులు గుంపులుగా చనిపోవును.
- ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల ఆక్సీక్లోరైడ్ మందును కలిపి మొక్కల మొదళ్లు తడిసే విధంగా తెగులు ఆశించిన మొక్కలు, దగ్గరలో ఉన్న మంచి మొక్కలకు కూడా పోయవలెను.

వరి

చలికాలంలో వరి నారుమళ్ల యాజమాన్యం :

ఎదుగుతున్న దశలో వరి నారుమళ్లను చలి నుంచి సంరక్షించుకోవాలి

- చలితో నారు ఎదుగుదల తగ్గడం సాధారణం. చలి నుంచి కాపాడటానికి నారు మడులను పలుచని పాలీథీన్ పట్టాతో లేదా యూరియా బస్తాలతో కుట్టిన పట్టాను కర్రలతో లేదా ఇనుప ఊచలతో నారుమడిపై నుంచి రాత్రి వేళలో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేసినట్లయితే వేడి వలన నారు త్వరగా 3–4 వారాల్లో ఆకులు తొడిగి నాట్లు వేయడానికి అనుకూలంగా ఉంటుంది.
- నారుమడిలో సాయంత్రం వేళలో సమృద్ధిగా నీటిని పెట్టి మరుసటి రోజు ఉదయాన్నే చల్లని నీటిని తీసివేసి మరల కొత్త నీరు పెట్టినట్లయితే నారు ఎదుగుదల బాగా ఉంటుంది.
- నారుమడిలో జింక్ లోప లక్షణాలు కనిపించిన వెంటనే జింక్ సల్ఫేట్ 1.0–2.0 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి అవసరం మేరకు 1–2 సార్లు 5 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.
- విత్తిన 15 రోజుల తర్వాత 2.5 కిలోల యూరియాను పై పాటుగా వేయాలి. ఈ యూరియాతో బాటు కార్బండజిమ్ 25 శాతం, మ్యాంకోజెబ్ 50 శాతం కలిపిన మిశ్రమ శిలీంధ్ర నాశనాన్ని 6.25 గ్రా పట్టించి విత్తుకొన్నట్లయితే నారు ధ్రుడంగా పెరుగుతుంది.
- నారుమడిలో అగ్గి తెగులు ఆశించకుండా ముందస్తుగా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- రబీ పంట కాలంలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కావునా విత్తిన 15 రోజులకు 2–3 గుంటల నారుమడికి కార్బోఫ్యూరాన్ త్రీజీ గుళికలు 800 గ్రాములు వేసుకోవాలి.
- నారు ఎదుగుదల లోపిస్తే నారు పీకే వారం రోజుల ముందు మరొకసారి 800 గ్రా. కార్బోఫ్యూరాన్ త్రీజీ గుళికలు వేయాలి.
- తీగజాతి కూరగాయలు

పక్షి కన్ను తెగులు

- బీర, సోర, కాకర, పొట్ల పంటలలో పక్షి కన్ను తెగులు ఆశించించే అవకాశం ఉంది. దీని నివారణ చర్యలు చేపట్టాలి.
- ఈ తెగులు ఆశించడం వలన ఆకులపై, కాయలపై గుండ్రని చిన్న మచ్చలు ఏర్పడి, ఆకులు రాలిపోతాయి. తెగులు నివారణకు తెగులును గమనించిన వెంటనే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బండిజమ్ 1 గ్రాముల లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి చొప్పున రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి.

మిరప

పూత పురుగు : ప్రస్తుతం పూత, పిందె దశలో మిరప పంటకు పూత పురుగు ఆశించి నష్టపరుస్తున్నట్లు సమాచారం. ముందస్తుగా దీనిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.

- పూత, మొగ్గలపై గుడ్లు పొదగి, బయటకు వచ్చిన అతి చిన్న లార్వాలు పూలలోని అండాశయాన్ని తొలిచి తినటంతో అండాశయం తెల్లగా మారి ఉబ్బుతుంది. పూ మొగ్గలు విచ్చుకోక రాలిపోతాయి.
- పిందె దశలో కాయలు గిడసబారి, గింజలు లేకుండా త్వరగా పండుబారి, కాయలు కొంకర్లు తిరిగి, పూత కాత విపరీతంగా రాలుతుంది.
- దీని నివారణకు పూత దశలో 5 శాతం వేప గింజల కషాయం లేదా 5 మి.లీ(1500 పీపీఎం) వేప నూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ఉధృతి ఎక్కువగా ఉంటే 1.25 మి.లీ ట్రైజోఫాస్ పిచికారీ చేసి, వారం రోజుల తరువాత క్లోరిపైరిఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కొమ్మ ఎండు.. కాయకుళ్లు తెగులు

- ఈ తెగులు ఆశించడం వలన ముదురు కొమ్మల బెరడుపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడి , కొమ్మలపై నుంచి కిందకు ఎండుతాయి.
- పండు కాయల మీద నల్లటి మచ్చలు ఏర్పడి కాయలు కుళ్లిపోతాయి.
- ఈ తెగులు నివారణకు ఎకరానికి ప్రొపికొనజోల్ 200 మి.లీ లేదా డైఫెన్‌కొనజోల్ 100 మి.లీ లేదా 200 మి.లీ ఆజాక్సీస్ట్రోబిన్ లేదా 500 గ్రా. కాపర్ హైడ్రాక్సైడ్ లేదా 5 శాతం పైరక్లోస్ట్రొబిన్+మిటరమ్ 55 శాతం(క్యాబ్రియోటాస్ 600 గ్రా) పూత సమయంలో, కాయలు పండుబారే సమయంలో పిచికారీ చేయాలి.

- విస్తరణ సంచాలకులు
ప్రొఫెసర్ జయశంకర్
వ్యవసాయ విశ్వ విద్యాలయం, హైదరాబాద్

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు / వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం

28.2°/14.6° / 29.7/13.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5


బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	బతుకు చిత్రం
ఉ.10.30	జనపథం
ఉ.11.30	న్యూస్ ఫీచర్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.00	రీజనల్ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్

ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ

ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్టర్
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో

ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్




స్టార్ మూవీస్

ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్

ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా

ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా



ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పట్టణంలోని ఎల్‌బీ నగర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. చుట్టు కంచె లేక పోవడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. ట్రాన్స్‌కో అధికారులకు తెలిసినప్పటికి పట్టించుకోవడం లేదు. చుట్టు పిచ్చిమొక్కలు పెరిగినాయి అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలి

– కుమార్, ఎల్‌బీ నగర్, భూపాలపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్: 9533728871

లోకల్ వాయిస్

24 గంటల వైద్యసేవలు అందించాలి



గణపురం: ఆరోగ్యకేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందించాలి. వైద్య సేవలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 20 పడకల ఆస్పత్రిగా మార్చి వైద్య సేవలందించాలి.

–బత్తిని శివశంకర్, గణపురం

నేడు మండలంలో స్పీకర్ పర్యటన...

మొగుళ్లపల్లి: సోమవారం మండలంలోని మేదరమెట్ల, ముల్కలపల్లి గ్రామాలలో నిర్మించనున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి హాజరవుతున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బల్లారి తిరుపతిరావు తెలిపారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, హాజరు కావాలని ఆయన కోరారు.

పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి

భూపాలపల్లి అర్బన్: సావిత్రీబాయి పూలే జయంతిని ఈనెల 3వ తేదిన జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని స్వేరోస్ ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మందుల వెంకన్న కోరారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పూలే జయంతి సందర్భంగా జిల్లా అంతట స్త్రీవాదం బలపడేలా, విజ్ఞాన వెలుగులు అందేలా ప్రపంచానికి తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని మండల కేంద్రాల్లో తప్పని సరిగా నిర్వహించాలని, స్వేరోస్ ఏవీఎంలను ఏర్పాటు చేయాలని తెలిపారు. 2వ తేదిన క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంట్లో పూలే చిత్ర పటాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. 3వ తేదిన జిల్లా కేంద్రంలో అఖండ జ్ఞానజ్యోతి వెలిగించడం జరుగుతుందన్నారు. సమావేశంలో నాయకులు భద్రయ్య, కార్తీక్, రఘు, సుమన్, శ్రీధర్, రమేష్, రాజబాబు, శేఖర్ పాల్గొన్నారు.

ప్రయాణికుల ప్రాణాలు గాలికి..



బస్సులో ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్న విద్యార్థులు, ప్రయాణికులు

టేకుమట్ల: మండలంలోని గిద్దెముత్తారం, గర్మిళ్ళపల్లి, వెంకట్రావుపల్లి నుంచి ప్రతిరోజు చిట్యాలలోని, ఇంటర్, మోడల్ స్కూల్‌లకు విద్యార్థులు వెళ్తుంటారు. ఉదయం మండల కేంద్రం నుంచి 9గంటలకు వెళ్లే బస్సులో విద్యార్థులతో పాటు ప్రయాణికులు పరకాలకు వెళ్తుంటారు. ఇక సాయంత్రం ఇంటర్ కాలేజీ, మాడల్ స్కూల్ విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం అతి కష్టంగా మారింది. మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఒక్క బస్సు కూడా లేకపోవడంతో 4గంటలకు వచ్చే బస్సులో ప్రయాణికులతో పాటు, విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. కాలేజీ, మోడల్ స్కూల్ పాఠశాల సమయంలో విద్యార్థులు ఎక్కువై ప్రయాణికులతో తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటూ విద్యార్థులు ప్రతిరోజూ ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, నాయకులు స్పందించి సాయంత్రం 4 గంటలకు ప్రయాణికుల, విద్యార్థుల ప్రయాణ సౌకర్యార్థం బస్సు ట్రిప్పులను పెంచాలని ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.

సామాజిక న్యాయం కోసం పోరాడాలి

టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు బొట్ల చక్రపాణి



సమావేశంలో అభివాదం టీమాస్ నాయకులు

మొగుళ్లపల్లి: తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఏర్పడిన తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక టీమాస్ ఆధ్వర్యంలో అన్ని కుల, సామాజిక, ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని టీమాస్‌ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలోని కేశవసూర్క్‌లో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేముల మహేందర్‌గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా చక్రపాణి, బందు సాయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కులం ఎంత జనాభా ఉందో అంత బడ్జెట్‌లో వాటా కేటాయించి వారి అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని అలాగే అన్నిరంగాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తేనే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏ లక్ష్యం కోసం పోరాడి తెచ్చుకున్నామో దానికి అనుగుణంగా పరిపాలన సాగడం లేదని తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు, రైతులు అనేక సమస్యలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. అనంతరం టీమాస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా గాలి సుధాకర్, కో కన్వీనర్‌గా చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, బండారి భిక్షపతి, బండారి కుమారస్వామితో పాటు పది మంది సభ్యులను ఎన్నుకున్నారు.

రవీందర్‌రెడ్డి నియామకంపై టీఆర్‌ఎస్ నాయకుల హర్షం

చిట్యాల: పరకాల వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండలంలోని చల్లగరిగె గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రవీందర్‌రెడ్డి నియామకం పట్ల సొసైటీ చైర్మన్ కర్రె అశోక్‌రెడ్డి, నాపాక ఆలయ కమిటీ చైర్మన్ ఏరుకొండ గణపతి, టీఆర్‌ఎస్ మండల నాయకులు ఆరెపల్లి మల్లయ్య, శంకర్, రవీందర్‌రావు, యుగేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివా రం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో 2001 నుంచి రవీందర్‌రెడ్డి నిరంతరం పోరాటం చేశారని పేర్కొన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తికి స్పీకర్ మధుసూదనాచారి చైర్మన్ పదవి ఇప్పించడం గర్వకారణమన్నారు. ఉద్యమంలో పని చేసిన నాయకులను, కార్యకర్తలను స్పీకర్ గుర్తించి నామినేటెడ్ పదవులను, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారన్నారు. వారి వెంట మండల నాయకులు రవీందర్, కిరణ్, రాయమల్లు, కిరణ్,రమణాచారి, పిట్టల సుధాకర్, రమేష్, తిరుపతి ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలను విజయవంతం చేయాలి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ వర్గీకరణ కోసం నేటి నుంచి 5వ తేదీ వరకు ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో చేపట్టే ఉపవాస దీక్షలను విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జీ బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నోముల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని లేకుంటే ఆందోళనలు తప్పవన్నారు. కార్యక్రమంలో అంబాల చంద్రమౌళి, రేనుకుంట్ల కొమురయ్య, మొలుగూరి రవీందర్, కోలేపాక రవీందర్, చందర్, సురేష్, రాజన్న, బాబు, సత్యనారాయణ, బట్టువిజయ్, రమేష్ పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

నాగమణికి సంఘీభావం

భూపాలపల్లి అర్బన్: హనుమాన్ నగర్ కాలనీలో ప్రేమ పోరాటం చేస్తున్న ప్రియురాలు నాగమణికి సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు ఆదివారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొడపాక సంజీవయ్య మాట్లాడుతూ.. ప్రేమపోరాటం చేస్తున్న నాగమణి ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొడపాక సంజీవ్, యువసేన జిల్లా అధ్యక్షుడు మహేందర్ పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన అప్పం కిషన్

కాటారం: కాటారం సబ్ డివిజన్ డీఎస్పీ కేఆర్‌కే ప్రసాదరావును ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రస్తుత పరిస్థితులపై డీఎస్పీతో చర్చించారు. గ్రామాల్లో యువత పెడదారి పట్టకుండా పోలీస్ శాఖ చేపడుతున్న సేవలు అభినందనీయం అని కిషన్ కొనియాడారు. యువతను ప్రోత్సహించే విధంగా రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని అట్టి కార్యక్రమానికి హాజరై తమ అమూల్యమైన సందేశం, సలహాలు ఇవ్వాలని కిషన్ ఈ సందర్భంగా డీఎస్పీని కోరారు.

'కొండా' యువ సేన గ్రామ కమిటీ

రేగొండ: మండలంలోని గుట్టకింది రావులపల్లి గ్రామంలో కొండా యువసేన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని కొండా యువసేన మండల అధ్యక్షుడు గుర్రాల సుమన్ రెడ్డి పేర్కొన్నారు.

వేములవాడలో దళితమోర్చ సమావేశాలు

భూపాలపల్లి రూరల్: జనవరి నెల 5, 6వ తేదిలలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు వేములవాడలో జరుపనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దుప్పటి భద్రయ్య తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేములవాడలో జరిగే సమావేశాలకు బీజేపీ ఎస్సీమోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి చిన రాము, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, సాంబమూర్తి, వేముల అశోక్ పాల్గొని పలు తీర్మానాలు చేయనున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, ప్రభాకర్, కనకం భద్రయ్య, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి
సోమవారం । జనవరి । 1 । 2018
సాక్షి

ఆప్కో బకాయిలు వెంటనే చెల్లించాలి

జాతీయ చేనేత బోర్డు డైరెక్టర్ వన్నాల శ్రీరాములు

కమలాపూర్: చేనేత సహకార సంఘాలకు ఆప్కో నుంచి రావాల్సిన బకాయిలు సుమారు రూ.8 కోట్లు వెంటనే చెల్లించాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే, జాతీయ చేనేత బోర్డు డైరెక్టర్ వన్నాల శ్రీరాములు డిమాండ్ చేశారు. కమలాపూర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు గత ఆరు నెలలుగా ఆప్కో నుంచి రావాల్సిన బకాయిలు పేరుకుపోయాయని, దీంతో వడ్డీలు చెల్లించలేక నష్టీ విరిగే పరిస్థితి నెలకొందన్నారు చేనేతకు రూ.12 వందల కోట్లు అని ప్రకటించినప్పటికీ ఒక పద్ధతి, ప్రణాళిక లేదని, కేవలం పవర్ లూమ్స్, వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్క్ అంటూ ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణలో వంద లాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న కమలాపూర్ చేనేత సంఘం పాలకుల నిర్లక్ష్యంతో దివాలా తీసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే ఆప్కో బకాయిలు చెల్లించాలని, లేదంటే ఆప్కో ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తుమ్మ శోభన్‌బాబు, చేనేత సంఘ కోశాధికారి వందనాల రాజమౌళి,సదానందం పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న శ్రీరాములు

ఎస్పీ కోటిరెడ్డిని కలిసిన సీఐలు

మహబూబాబాద్ రూరల్: ఎస్పీ నంద్యాల కోటిరెడ్డిని సీఐలుగా పదోన్నతులు పొందిన కొమ్ము తిరుపతి, కొండ్ర శ్రీనివాస్ ఆదివారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకేలు అందజేశారు.

ఎస్పీని కలిసిన ఏఎస్సైలు..

ఎస్పీ కోటిరెడ్డిని హెడ్ కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్సైలుగా పదోన్నతులు పొందిన రమేష్, సూరయ్య, సత్యనారాయణ, సారయ్య ఆదివారం కలిసి బొకే అందజేశారు.


మానుకోట ఎస్పీ కోటిరెడ్డిని కలిసి బొకే అందజేస్తున్న సీఐలు

సిఫారసులు ఉపసంహరించుకోవాలి

మహబూబాబాద్ రూరల్: ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి ఏడాది 10 శాతం ఫీజు ప్రభుత్వ అనుమతి లేకుండానే యాజమాన్యాలు పెంచుకోవచ్చని ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ చేసిన సిఫారసులను ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస శ్రీనివాసులు అన్నారు. టీపీటీఎఫ్ మానుకోట మండల శాఖ సమావేశం పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. సంఘం 2018 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.

గ్రేటర్ ఉప ఎన్నిక బరిలో ఇద్దరు


టీఆర్ఎస్ అభ్యర్థిని అనిశెట్టి సరిత


కొలను సంతోష్‌రెడ్డి

వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 44వ డివిజన్ ఉప ఎన్నిక నువ్వా నేనా అన్నట్లుగా సాగనుంది. ఆదివారం నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజు కావడంతో బీజేపీ డమ్మీ అభ్యర్థిగా కొలను రత్న, ఇండిపెండెంట్ అభ్యర్థులు బంక రాకేష్‌యాదవ్, సముద్రాల రజినీకాంత్, కుందారపు శ్రీనివాస్‌లు ఉపసంహరించుకున్నారు. దీంతో టీఆర్ఎస్ అభ్యర్థిని అనిశెట్టి సరిత, బీజేపీ అభ్యర్థి కొలను సంతోష్‌రెడ్డిలు బరిలో నిలిచారు. ఈ మేరకు ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణాకర్, ఏఆర్ఓలు శ్రీవాణి, పారిజాతంలు ఒక ప్రకటనలో వెల్లడించారు. అధికార పార్టీ టీఆర్ఎస్ మొదటి నుంచి ఉప ఎన్నిక ఏకగ్రీవం కోసం విశ్వప్రయత్నాలు చేసింది. మొదటి నుంచి బీజేపీ జిల్లా, గ్రేటర్ నేతలు ఉప ఎన్నిక నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని ప్రకటించారు. ఈ నెల 9న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. జనవరి 11న కౌంటింగ్ ప్రక్రియ సాగుతోంది. అదే రోజు ఫలితాలు వెల్లడికానున్నాయని ఆర్ఓ కరుణాకర్ తెలిపారు.

స్వచ్ఛదర్పణ్‌లో అర్బన్ జిల్లా ఫస్ట్

హన్మకొండ అర్బన్: ఇప్పటికే స్వచ్ఛ ర్యాంక్ కేటగిరీలో 100శాతం ఓడీఎఫ్‌తో కేంద్రం నుంచి అవార్డు అందుకున్న వరంగల్ అర్బన్ జిల్లాకు మరో అరుదైన గౌరవం దక్కింది. స్వచ్ఛదర్పణ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకుల్లో వరంగల్ అర్బన్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. వరంగల్ అర్బన్‌తోపాటు మెదక్, రాజన్నసిరిసిల్ల, కరీం నగర్ జిల్లాలు 100శాతం ఓడీఎఫ్ అయినప్పటికీ స్వచ్ఛ దర్పణ్‌కు సంబంధించి అన్ని పారామీటర్లలో అర్బన్ జిల్లా పూర్తి మార్కులు(66.21) సాధించి మొదటి స్థానంలో నిలిచింది. తరువాతి స్థానాల్లో కరీంనగర్(60.37), రాజన్నసిరిసిల్ల (57.96) జిల్లాలు ఉన్నాయి.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



సీఐ రఘుచందర్‌కు ముఖ్యమంత్రి శౌర్య పతకం

ఏటూరునాగారం: ఏటూరునాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్ స్టేషన్‌కు బదిలీ అయిన దురిశెట్టి రఘుచందర్‌కు ముఖ్యమంత్రి శౌర్య పతకానికి ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది చివరిలో లా అండ్ అర్డర్‌లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన వారిని ఈ పతకంతో సత్కరిస్తుంది. ఏటూరునాగారంలో పనిచేసి బదిలీపై వెళ్లిన రఘుచందర్ దీనికి ఎంపికయ్యారు. 2016 ఏప్రిల్ 8న విధుల్లో చేరిన నాటి నుంచి తీవ్రవాద కార్యకలాపాలకు చెక్ పెట్టారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా పేరుగాంచిన ఏటూరునాగారాన్ని నక్సల్స్ రహిత ప్రాంతంగా మార్చడంతో రఘుచందర్ కీలక భూమిక పోషించారు. మావోయిస్టుల నాయకుల లొంగుబాటు, సీపీ బాట నక్సల్స్ అరెస్టులు, నకిలీ నక్సల్స్ ఆగడాలను అరికట్టడంలో ఆయన కీలక పాత్ర వహించారు. దేవాదుల, తుపాకులగూడెం బ్యారేజీకి అనునిత్యం రక్షణగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం రఘుచందర్ వ్యూహాలు ఫలించాయి. గుడుంబా మహామ్మారిని నిర్మూలించడంలో కీలక భూమిక పోషించారు. ఇలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించడంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి శౌర్య పతకానికి ఎంపిక చేసింది. అవార్డు రావడం ఆనందంగా ఉందని సీఐ రఘుచందర్ అన్నారు. ఏజెన్సీలో చేసిన అనుభవాలతో ప్రజలకు మంచి సేవలను అందించేందుకు కొత్త ఉత్సహంతో ఉన్నాన న్నారు. తన సేవలను గుర్తించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, డీజీపీ మహేందర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ భాస్కరన్, స్థానిక ఏఎస్పీ రాహుల్‌హెగ్డేకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ముఖ్యమంత్రి శౌర్య పతకానికి ఎంపికైన సీఐ దురిశెట్టి రఘుచందర్

పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందన

కోల్‌బెల్ట్: విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన పోలీసులకు సేవా పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పతకానికి ఎంపికైన ఏటూరునాగారం సీఐ రఘుచందర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బండ సతీష్, ఏఆర్ కానిస్టేబుల్ ఎన్.మధు, డిస్ట్రిక్ట్ గార్డు పెద్ది రాజు, ఏఆర్ ఎస్సై రైతు శ్రీహరిని ఎస్పీ ఆర్ భాస్కరన్ అభినందించారు.

మేడారంలో జేబుదొంగ పట్టివేత

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క– సారలమ్మ దర్శనానికి వచ్చిన భక్తుల జేబుల్లోని నగదు చోరీకి గురైంది. భక్తుల ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరో భక్తుడి జేబు కొట్టేస్తుండగా పట్టుబడిన దొంగను భక్తులు పోలీసులకు అప్పగించారు. అతడి వద్ద నుంచి పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. దొంగలను విచారిస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ రావు తెలిపారు.

అమెరికాకు నిహారిక

యూఎస్‌ఏ ఫెలోషిప్‌నకు ఎంపిక

- ప్రపంచ వ్యాప్తంగా పోటీ..
- భారత దేశం నుంచి నలుగురికే అవకాశం
- తెలంగాణ రాష్ట్రం నుంచి ఒకే ఒక్క ఉపాధ్యాయురాలు
- జనవరి 3 నుంచి మే 14 వరకు అమెరికాలో శిక్షణ

కాశీబుగ్గ : వరంగల్ రూరల్ గీసుకొండ మండలం గొర్రెకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న తొటం నిహారికకు అరుదైన అవకాశం లభించింది. అమెరికా ప్రభుత్వం 2011 నుంచి పుల్ బ్రైట్స్ కమిషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు స్కాలర్‌షిప్స్ అండ్ ఫెలోషిప్స్ అందజేస్తోంది. యునైటెడ్ స్టేట్స్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ అఫైర్స్ (ఈఎల్‌ఏ), ఇంటర్నేషనల్ రిసెర్చ్ ఎడ్యుకేషన్(ఐరెక్స్) ద్వారా ఇంటర్నేషనల్ లీడర్‌షిప్ ఇన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం(ఐఎల్ఈపీ)ఫర్ గవర్నమెంట్ టీచర్స్ అనే కార్యక్రమం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులను ఎంపిక చేస్తారు. దేశ వ్యాప్తంగా నలుగురు ఎంపిక కాగా అందులో తెలంగాణ నుంచి గొర్రెకుంట పాఠశాల ఉపాధ్యాయురాలు ఉన్నారు.

ఎంపిక విధానం..

ప్రభుత్వ ఉపాధ్యాయులకు కనీసం 15 సంవత్సరాల బోధన అనుభవం ఉండాలి. లాంగ్వేజీ ఉపాధ్యాయులు మినహా అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు అర్హులు. ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు (http://www.usief.org.in/fellowships/FIC-International- Leaders-in-Education-program. aspx) వెబ్‌సైట్ లాగిన్ అయితే సుమారు 25 ఆన్‌లైన్ ప్రశ్నలు ఉంటాయి. వీటికి 250 నుంచి 2000 పదాల వరకు రాయాలి. ప్రశ్నలు బోధన పద్ధతులు, పాఠ్యాంశ ప్రణాళిక, బోధన నిబంధనలు, కరెంట్ ఎఫైర్స్, సామాజిక అంశాలు, ఇన్నోవేటివ్ ఎడ్యుకేషన్ మెథడ్స్, ఎడ్యుకేషనల్ టెక్నాలజీ తదితర అంశాలపై ప్రశ్నలకు ఆన్‌లైన్‌లో సమాధానాలు రాయాల్సి ఉంటుంది.



నిహారికను సన్మానిస్తున్న ఎంఈఓ

నిహారికకు ఘన సన్మానం

ఫెలోషిప్‌కు ఎంపికైన ఉపాధ్యాయురాలు నిహారికను గీసుకొండ ఎంఈఓ సుజన్‌తేజ, హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు. మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎంఈఓ ఆకాంక్షించారు. నిహారిక గతంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కూడా ఎంపికైంది.

పరీక్ష ద్వారా ఎంపిక...

2017 మార్చిలో ఆన్‌లైన్‌లో పరీక్ష జరిగింది. ఫలితాలు మే నెలలో వెలువడ్డాయి. ఇందులో ప్రాథమికంగా ఎంపికైన ఉపాధ్యాయులకు అమెరికా కన్సలేట్, ఎంబసీలో ఇంటర్వ్యూ జరిగింది. ఇంటర్వ్యూ బోర్డులో దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లతోపాటు అమెరికాకు చెందిన ఒక ప్రతినిధి ఉన్నారు. ఇంటర్వ్యూలో 20 రాష్ట్రాల నుంచి ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వీరిని టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్(టోఫెల్)కు అనుమతించారు. టోఫెల్ పరీక్ష కోసం అమెరికా ప్రభుత్వం ఒక్కో ఉపాధ్యాయుడిపై 170 డాలర్లు (రూ.11,050) ఖర్చు చేసింది. ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ, టోఫెల్ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రపంచ వ్యాప్తం గా 64 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు.



అమెరికాలో ఐదు నెలల శిక్షణ..

ప్రపంచ వ్యాప్తంగా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ 2018 జనవరి 3 నుంచి మే 14 వరకు అమెరికాలో అన్ని వసతులతో కూడిన శిక్షణ ఇస్తారు. దీనికోసం అమెరికా ప్రభుత్వం ఒక్కో ఉపాధ్యాయుడిపై 25,000 డాలర్లు (రూ.16,25,000) ఖర్చు చేస్తుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ, నాగాలాండ్, మేఘాలయ, కేరళ రాష్ట్రాల నుంచి ఎంపికైన వారికి ఆయా ప్రభుత్వాలు వేతనంతో కూడిన సెలవులను మంజూరు చేశాయి. అయితే తెలంగాణకు చెందిన ఉపాధ్యాయురాలికి మాత్రం ఇక్కడి సర్కారు నుంచి ప్రోత్సాహం కరువైంది. పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపినా ప్రభుత్వం నుంచి తగినంత సహకారం రాకపోవడంపై నిహారిక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేటి ఆధునిక కాలంలో చాలామంది విలాసవంతమైన జీవితాన్ని గడిపేం... నిమిత్తం బయటకు వెళ్లాలన్నా.. బజారుకు వెళ్లి సరుకులు తీసుకురావాలన్... ఆధారపడుతున్నారు. నేటికాలంలో ప్రతి ఇంటిలో ఏమున్నా.. లేకున్నా.. మోడ... కోరుకుంటున్నారు. అవి ఇంటి ముందు ఫ్యాన్సీగా కనిపిస్తే చాలని భావిస్తు... పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు రహదారులపై రయ్..రయ్ అంటూ... గోలుకు మొగ్గు చూపుతున్నారు.



కుర్ర కారు జోరు

- న్యూ ఇయర్ న్యూబైక్స్
- సరికొత్త మోడళ్లతో కార్ల పరు...
- రోజురోజుకూ పెరుగుతున్న వా...

రంగ్...

ఖిలా వరంగల్ :

న్యూ ఇయర్ సందర్భంగా ఒకటో తేదీనే కొత్త కార్లు, ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసేందుకు చాలా మంది ముందస్తు బుకింగ్ చేసుకున్నారు. యువత అభిరుచికి అనుగుణంగా కంపెనీలు కొత్తకొత్త మోడల్స్ డిజైన్లను మార్కెట్‌లోకి తీసుకొచ్చాయి. ఇందులో ఎక్కువగా రూ.2.50 లక్షల నుంచి 10 లక్షల లోపు కార్లు, రూ. 50 వేల నుంచి రూ.2 లక్షల వరకు మోడల్స్ బట్టి బైక్‌లను అందుబాటులో ఉంచారు. వీటిలో స్పోర్ట్స్ బైక్‌లకు ఎక్కువ క్రేజీ ఉంది. ఒకప్పుడు పట్టణ రోడ్లపైనే పరుగులు పెట్టే ఈ బైక్‌లు ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కూడా హంగామా చేస్తున్నాయి. టీవీఎస్, డ్యూక్ (కేటీఎం కంపెనీ)రాయల్ ఎన్‌ఫీల్డ్, సీబీ జెడ్, పల్సర్ 125, 150, 200 ఆర్‌ఎస్ స్పోర్ట్స్ బైక్‌లపై అన్ని వర్గాల యువత మోజు పడుతోంది.



షోరూంలకు మంచికాలం..

వరంగల్ నగరంలో నూతన సంవత్సర వేడుకల్లో అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు యువత ఉత్సాహం కనబరుస్తున్నారు. న్యూ ఇయర్ నూతన బైక్స్, ఆకర్షణీయమైన మోడల్స్‌లో కారు కొనాలని అందరిమదిని తొలిచేస్తోంది. గత కొద్దినెలలుగా కార్ల అమ్మకాలు జోరుగా పెరిగి పోతున్నాయి. ఇందుకు ప్రధానంగా వడ్డీ రేట్లు దోహదపడుతున్నాయి. కారును కొనుగోలు చేయాలనుకునే వారిలో దాదాపు 80 శాతం మంది లోన్‌కే ప్రధాన్యమిస్తున్నారు. కారు రుణంపై వడ్డీరేటు 9 శాతం స్థాయిలో ఉండడం అటు పరిశ్రమకు, ఇటు కస్టమర్లకు ప్రయోజనం కలిగిస్తున్న అం శం. డిసెంబర్ మొదటి నుంచి 30 వరకు కార్ల కంపెనీల అమ్మకాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. గత ఏడాది కంటే ఈ ఏడాది ఇదే నెలలో నమోదైన అమ్మకాల ఎక్కువగా ఉన్నాయి. మారుతి, టోయోటా మహీంద్రా హ్యుందాయ్, ఫోర్డ్ ఆఫర్ల కారణంగా ఆశించిన స్థాయిలో విక్రయించామని, మంచి వృద్ధి నెలకొందని షోరూం నిర్వాహకులు చెబుతున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా మరింత అమ్మకాలు పెరిగే అవకాశాలున్నాయని తెలుపుతున్నారు.

పాత వాహనాలకు గుడ్‌బై..

మార్కెట్‌లోకి కొత్త బైక్, కార్లు వచ్చాయంటే వినియోగదారులు, యువత పాత వాహనాలకు గుడ్‌బై చెబుతున్నారు. అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకట్టుకునేందుకు కంపెనీలు ఆకర్షణీయమైన ఆఫర్లతో కొత్త వాహనాలను మార్కెట్‌లోకి తీసుకొస్తున్నారు. తక్కువ వడ్డీరేట్లతో ఫైనాన్స్ సౌకర్యం, ఇన్సూరెన్స్ వారెంటీలతో కంపెనీలు హోరెత్తిస్తున్నాయి.



...దుకు ఆసక్తి చూపుతున్నారు. పని
...న్నా.. చాలామంది వాహనాలపైనే
...ల్ కారు, ద్విచక్రవాహనం ఉండాలని
...న్నారు. నూతన సంవత్సరాన్ని
... దూసుకుపోయే కార్లు, బైక్‌ల కొను

...ంగులు
...ండకం



...రంయ్..

కొత్త ఫీచర్లు.. కొత్త మోడళ్లు..

కా...నికి అనుగుణంగా ప్రజలు పోటీ పడుతు న్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ, డిగ్రీ, పీజీ, ఇతర టెక్నికల్ కోర్సులు చేసే విద్యార్థులు, యువత, మధ్య వయస్సు వారు కొత్త ఫీచర్లు, కొత్త మోడళ్లు, రివ్వున దూసుకుపోయే వాహనాలపై దృష్టి సారిస్తు న్నారు. స్పోర్ట్స్ బైక్‌లు ఎన్ని వచ్చినా దేశీయంగా కొన్ని కంపెనీల బైక్‌లు, కార్లు అగ్రగామిగా నిలుస్తున్నాయని పలువురు షోరూం యజమానులు చెబుతున్నారు. యువతను వాహనప్రి యులను ఆకట్టుకునేందుకు మార్కెట్ లోకి అనేక రకాల మోడల్స్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి.



2017 డిసెంబర్ 1 నుంచి 30 వరకు రిజిస్ట్రేషన్ అయిన వాహనాల వివరాలు జిల్లాల వారీగా..

అన్నిరకాల వాహనాలు	వరంగల్ రూరల్	జనగామ	మహబూబాబాద్	భూపాలపల్లి	వరంగల్ అర్బన్
మోటార్‌సైకిళ్లు	1510	703	692	776	721
కారు	215	27	34	38	31
ఆటోలు	98	19	25	22	15
గూడ్స్ హెచ్‌జీవి	42	3	2	4	26
గూడ్స్ ఎల్‌జీవి	33	16	19	18	21
మోటార్ క్యాబ్	22	11	6	8	6
మాక్సి క్యాబ్	4	3	1	2	1
మొత్తం సంఖ్య	1924	782	729	868	821



మేడారం జాతరలో అమ్మవార్ల గద్దెల వద్దకు వెళ్తున్న భక్తులు



పోటెత్తారు..

మేడారం జాతరకు భక్తులు భారీగా వస్తున్నారు. ఆదివారం వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 20 వేల మంది తరలివచ్చారు. తొలుత వారు జంపన్నవాగులో ఏర్పాటుచేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద స్నానాలు చేశారు. తర్వాత సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లపాపలను చల్లంగా చూసి కోరిన కోర్కెలు నెరవేర్చాలని భక్తి శ్రద్ధలతో వేడుకున్నారు. కాగా, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాలాజీ, తాడ్వాయి ఎస్సై కరుణాకర్‌రావు పోలీసు సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.

-ఎస్ఎస్ తాడ్వాయి



గద్దెల వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు



జాతరలో పిండివంటలు చేసుకుంటున్న భక్తులు



మేకపోతుకు బెల్లం శాక పోస్తున్న భక్తులు



మనసారా మొక్కుతున్న యువతి



మేడారంలో ఎత్తు బంగారం (బెల్లం) ఇస్తున్న భక్తులు

కంకవనంపై కత్తి

మేడారంలో యథేచ్ఛగా వెదురు నరికివేత

- జాతర పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు
- అంతరించిపోతున్న కంక వనాలు
- నీరుగారుతున్న 'హరితహారం' లక్ష్యం

ఎస్ఎస్తాడ్వాయి(ములుగు): వెదురు వనాలతో కళకళలాడుతున్న మేడారం అటవీ ప్రాంతాన్ని అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. మహా జాతరను పురస్కరించుకుని కంకబొంగులు కోతకు గురవుతున్నాయి. జాతర అభివృద్ధి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు వెదురు వనాలను ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తున్నారు. ఇటీవల కాలంలో అటవీ సంపద హరించిపోతుండగా.. అటవీశాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

బస్టాండ్ నిర్మాణానికి వెదురు..

జాతర అభివృద్ధి పనుల్లో భాగంగా ఆర్టీసీకి ప్రభుత్వం రూ. 2.48 లక్షల నిధులు కేటాయించింది. ఈ నిధులతో బస్టాండ్‌లో తడక పందిళ్ల ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ పందిళ్లు వేసేందుకు మేడారం, నార్లాపూర్, కాల్వపల్లి అటవీ ప్రాంతం నుంచి కంక వెదురును నరికివేయిస్తూ రాత్రికి రాత్రి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లపై తరలిస్తున్నారు. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వెదురును నరికిస్తున్నా అటవీశాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గద్దెల వద్ద క్యూ లైన్ల కోసం..

దేవతల గద్దెల ప్రాంగణంలోని భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ల కోసం వేస్తున్న పందిళ్లు, పందిళ్ల పైకప్పులకు వెదురు తడకలు, బొంగులు వినియోగిస్తున్నారు. అనుమతి లేకుండా భారీగా బొంగులను నరికి వీటికి వినియోగిస్తున్నా.. ఎవరూ పట్టించుకోకపోడంతో వెదురు వనాలు వేగంగా కనుమరుగవుతున్నాయి.



మేడారం బస్టాండ్‌లో కంకబొంగులతో పందిళ్లు ఏర్పాటు చేస్తున్న కూలీలు

నివారణ చర్యలు శూన్యం..

ప్రతి జాతర సందర్భంగా అటవీశాఖ అధికారులు అడవుల సంరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంటారు. అడవుల నరికివేతతో కలిగే నష్టాలను కళాకారుల బృందాలతో అవగాహన కల్పిస్తుంటారు. భక్తులు అడవిలోని చెట్లు, బొంగులు నరకకుండా చర్య తీసుకుంటారు. జాతరలో వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు కోసం సైతం వెదురు బొంగులను వినియోగించకుండా జాగ్రత్త తీసుకుంటారు. కానీ ఆర్టీసీ బస్టాండ్, క్యూలైన్లు, ఇతర అభివృద్ధి పనుల కోసం వేల సంఖ్యలో వెదురు చెట్లను నరుకుతున్నా చర్య తీసుకోకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

నీరుగారుతున్న లక్ష్యం

మేడారం జాతరలో కంక వనాలది ప్రత్యేక స్థానం మహా జాతర సందర్భంగా ప్రత్యేకంగా అల్లిన కంక బొగుల బుట్టల్లోనే కుంకుమ భరణే రూపంలో అమ్మవార్లు గద్దెలపైకి తరలివస్తారు. పూజారులు కంక వనాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి సమ్మక్క గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఒకప్పుడు భారీగా ఉన్న ఈ వన సంపద రోజురోజుకు తరిగిపోతోంది. మేడారానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు హరితహారం పేరుతో ప్రభుత్వం కంకవనాలు పెంచాలని భావించినా అక్రమార్కుల కారణంగా అది నీరుగారిపోతోంది.

సెలవులో ఉన్నా..

నేను మూడు రోజుల నుంచి సెలవులో ఉన్నాను. బస్టాండ్ నిర్మాణాల కోసం ఆర్టీసీ వారు జామాయిల్ కర్రలను ఉపయోగిస్తారు. కానీ కంక బొంగులను వాడుతున్న విషయం నాకు తెలియదు. వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలిస్తా..

– ప్రభాకర్, సెక్షన్ ఆఫీసర్



దేవతల గద్దెల ప్రాంగణంలో క్యూలైన్లపై పందిళ్ల ఏర్పాటుకు తీసుకొచ్చిన కంక బొంగులు

వరంగల్ అభివృద్ధిపై కేసీఆర్ దృష్టి

- సీపీఎస్ రద్దు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- జనవరిలో నిజాం గ్రౌండ్స్‌లో టీఎన్జీవోస్ సభ
- కేంద్ర సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా: ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండ అలంకార్ జంక్షన్‌లోని టీఎన్జీవోస్ భవన్‌లో ఆదివారం వరంగల్ రూరల్ జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా టీఎన్జీఓ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోలా రాజేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగి కార్యవర్గ సమావేశానికి రవీందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలు పట్టించుకున్న ప్రభుత్వాలే లేవని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చర్చలతోనే వందకు వంద శాతం ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. 31 జిల్లాలు ఏర్పడిన తర్వాత ఉద్యోగుల పై పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. అధికారులు 8 గంటలు పనిచేస్తే ఉద్యోగులు 18 గంటలు పనిచేయాల్సిన



మాట్లాడుతున్న కారం రవీందర్‌రెడ్డి

పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం జనవరిలో హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో టీఎన్జీవోస్ ఉద్యోగుల రాష్ట్ర సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఎస్ రద్దు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ పరిటాల సుబ్బారావు, టీజీఏ ఉద్యోగుల సంఘం నేతలు ఎ.జగన్మోహన్‌రావు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శులు మామిండ్ల రాజేందర్, ఉపేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీనివాసరావు, జిల్లా నేతలు రత్నవీరాచారి, ఫణికుమార్, పుల్లూరి వేణుగోపాల్, కత్తి రమేష్, జి.వేణుగోపాల్, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడిగా రాంకిషన్..

టీఎన్జీఓఎస్ వరంగల్ రూరల్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా జి.రాంకిషన్ ఎంపికయ్యారు. అలాగే, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జి.వేణుగోపాల్ ఉపాధ్యక్షులుగా పి.సదానందం, ఎల్.హేమానాయక్, బి.అలివేలు, శ్రీకాంత్‌రెడ్డి, జగదీశ్వర్, ఫారూఖీ, కుమారస్వామి, రమేష్, కార్యదర్శిగా ఎండీ.షఫీ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.శ్రీధర్, జి.సునీల్‌కుమార్, పి.త్రివేణి క్రీడాకార్యదర్శిగా అక్రమ్‌అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.వేణు కోశాధికారిగా ఎం.సారంగపాణి, ప్రచార కార్యదర్శిగా బి.సుధాకర్ కార్యవర్గ సభ్యులుగా ఎస్.విద్యాసాగర్, కె.రవికుమార్, జ్యోతిక్షేమబాయ్, రజిత ఎన్నికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోలా రాజేష్‌గౌడ్ తెలిపారు.

కొత్త రాష్ట్రంలోనూ పాత విధానాలే..

- ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బి.వెంకట్

కాజీపేట అర్బన్: పోరాడి సాధించుకున్న కొత్త రాష్ట్రంలోనూ పాలకులు పాత విధానాలనే అమలు చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బి.వెంకట్ ఆరోపించారు. హన్మకొండలోని కల్యాణి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సీపీఎం జిల్లా 19వ మహాసభలు ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బి.వెంకట్ పాల్గొని మాట్లాడారు. బీజేపీకి టీఆర్ఎస్ ప్రభుత్వం బీ టీంగా వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు. బీజేపీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలో విద్యాసంస్థలపై దాడులకు దిగడం దారుణమని అన్నారు. పరిశ్రమల స్థాపనతోనే జిల్లా




సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

అభివృద్ధి సాధ్యమని, ఉపాధి కల్పన కోసం పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 30 పరిశ్రమలు మూతపడ్డాయని తెలిపారు. సిక్కులు, బౌద్ధులు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే ఎస్సీలుగా పరిగణిస్తూ.. దళిత క్రైస్తవులకు మాత్రం ఎస్సీ ధ్రువీకరణ పత్రాలను అందించడంలేదని అన్నారు. అలాగే, ఉద్యోగ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం మహాసభల్లో అర్బన్ జిల్లా అభివృద్ధికి పలు తీర్మనాలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 25 జిల్లాల్లో మహాసభలను పూర్తి చేసుకుని ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు నల్గొండలో రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ ఉద్యమిస్తుందని వెంకట్ స్పష్టంచేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, ఉప్పలయ్య, వెంకట్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు కడుపునిండా భోజనం

- కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, గురుకులాల్లో ఒకే మెనూ
- నెలలో నాలుగు సార్లు చికెన్, రెండుసార్లు మటన్
- ప్రతిరోజు స్నాక్స్.. హార్లిక్స్, బూస్ట్
- కొత్త సంవత్సరం నుంచి అమలు

విద్యారణ్యపురి: నూతన సంవత్సర కానుకగా పేద విద్యార్థులకు ప్రభుత్వం ఇక నుంచి మరింత పౌష్టికాహారాన్ని అందించనుంది. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, గురుకులాల్లో ఒకే మెనూను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ అండ్ కమిషనర్ జి.కిషన్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త మెనూ ప్రకారం.. నెలలో నాలుగుసార్లు చికెన్ రెండుసార్లు మటన్ వడ్డించనున్నారు. కేజీబీవీల్లో బాలికలకు ఇక నుంచి మటన్ భోజనం అందిస్తారు. నెలలో 2, 4వ ఆదివారాల్లో మధ్యాహ్నం మటన్, 5వ ఆదివారం చికెన్, 2, 4వ బుధవారాల్లో రాత్రి చికెన్‌ను వడ్డించాల్సి ఉంటుంది. వారం రోజుల్లో ఆరు రోజులు (బుధవారం మినహా) అరటిపండు, సీజనల్ పండ్లు ఇవ్వనున్నారు. వారంలో నాలుగు రోజులు గుడ్లు (బుధవారం, ఆదివారం, శనివారం మినహాయించి) అందిస్తారు. శనివారాల్లో సాయంత్రం వరుసగా గులాబ్‌జామ్, సెమియా, రవ్వ కేసరి, ఫ్రూట్‌సలాడ్, ప్రతిరోజు ఉదయం బూస్ట్ లేదా బోర్నవిటా లేదా హార్లిక్స్, రాగి మాల్ట్ 20 రోజుల పాటు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతిరోజు మధ్యాహ్నం భోజనంలో వివిధ కూరగాయలు, పప్పుతో పాటు, పెరుగు, నెయ్యి రసం తప్పనిసరిగా వడ్డించబోతున్నారు. ప్రతిరోజు సాయంత్రం ఉడకబెట్టిన బఠాని, పెసర్లు, అటుకులు, స్వీట్‌కార్న్, పల్లిపట్టీ లేదా నువ్వుల పట్టి పాటు టీ అందజేస్తారు. ఈమేరకు మెనూ చార్టును కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, గురుకులాలకు పంపారు. నూతన మెనూను అమలు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.

75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం

150 తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో ఎంపికైన మండలాలు

రూ.653 కోట్లు స్వయం ఉపాధి కల్పనకు కేటాయించిన నిధులు..

రూ.450 కోట్లు ప్రపంచ బ్యాంకు సమకూరుస్తున్న నిధులు

రూ.203 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సిన నిధులు

పట్టాలెక్కని పల్లె ప్రగతి

నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్‌ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.

కేటాయింపులు ఉన్నా..


రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..

హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..


రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్ధంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుక బడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.



రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజిపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంట లో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.



2018 పోరాటాల సంవత్సరమే

కోల్‌బెల్ట్: సింగరేణిలో 2018లో పోరాటాల సంవత్సరంగా రాబోతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరియా పర్యటనకు రానున్న సీఎం పర్యటన కోసం సింగరేణి సంస్థ రూ. 34 లక్షలను కేటాయించిందని, ఆవిర్భావ వేడుకలకు కార్మికుల వేతనాల నుంచి రికవరీ చేయటం పట్ల అభ్యంతరం తెలిపారు. మంజూర్‌నగర్ మిలీనియం క్వార్టర్స్ వద్ద నివసిస్తున్న కార్మికులు తమకు అలాట్ చేసిన క్వార్టర్స్‌కు గ్రిల్స్ బిగించుకుంటే కార్మికుల నుంచి రూ. 1000 చొప్పున రికవరీ చేసేందుకు నోటీసులు పంపినందున తక్షణమే వాపస్ తీసుకోవాలని, ఏరియాలో పెండింగ్‌లో గల ప్రమోషన్‌లను వెంటనే యాక్టింగ్ చేసిన వారందరికీ అందజేయాలని రమేష్ డిమాండ్ చేశారు.

శిక్షణ తరగతులకు తరలిరావాలి

చిట్యాల: నాగార్జునసాగర్ లో ఈ నెల 6, 7 తేదీలలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ రెండు రాష్ట్రాల రాజకీయ శిక్షణ తరగతులను మాదిగ కులస్తులు జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి దొడ్డి కిష్టయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు బొట్ల మొగిలి, మండల నాయకులు ఎల్కటి రాజయ్య, కొయ్యడ రమేష్, బండారి రాజు, మంత్రి రాజబాబు, రవి, శైలేందర్, ప్రభు, మోరె మొగిలి, స్వామి, లింగయ్య , కార్యకర్తలు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ టీఎస్ శిక్షణా తరగతుల పోస్టర్‌ను దొడ్డి కిష్టయ్య, దబ్బెట రమేష్ ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు ఎల్కటి రాజయ్య, చిట్యాల మండల అధ్యక్షుడు బొట్ల మొగిళి, నాయకులు ఆకినపెల్లి మహేందర్, మైస రాంచందర్, మారెపెల్లి రాజకొంరయ్య, ఎల్కటి నర్సయ్య, కోంద్ర సారయ్య, శాస్త్రాల తిరుపతి, ఆకునూరి జగన్, మేర్గు రామక్రిష్ణ, జీడి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ

మొగుళ్లపల్లి: ఆర్యవైశ్య సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా కన్వీనర్ శిద్దంశెట్టి వైకుంఠం, ఎన్నికల అధికారి జిల్లా కార్యదర్శి బజ్జూరి రాఘవులు తెలిపారు. మండల అధ్యక్షుడిగా మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన దోమకుంట్ల రమేష్, ఉపాధ్యక్షుడిగా బజ్జూరి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా గంగిశెట్టి రామకృష్ణ, కోశాధికారిగా బజ్జూరి రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా బజ్జూరి చంద్రమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాఘవులు తెలిపారు. నాయకులు సోమశాంధ కుమార్, సూర్యదేవర సదానందం, ఎర్రం రాజమౌళి, అయిత రాజయ్య, రాజు, గోగుల జగదీశ్వర్, గుండా బిక్షపతి, నాగరాజు, కట్కూరి శ్రీధర్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పొనుగంటి ప్రణయ్,
ఏఈఓ, ధర్మరావుపేట
అంశం: అధిక దిగుబడికి సలహాలు సూచనలు



గణపురం:

ప్రశ్న : అధిక దిగుబడికోసం రైతులకు ఎలాంటి సలహాలిస్తున్నారు?

జవాబు: రైతులు పంటలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలి. వ్యవసాయాధికారుల సూచనల మేరకు దిగుబడి వచ్చే పంటలను సాగు చేసుకోవాలి. సేంద్రియ విధానంలో పంటలు సాగు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

ప్రశ్న : రసాయన ఎరువు వల్ల ఎలాంటి నష్టం వాటిల్లుతుంది ?

జవాబు: రసాయన ఎరువులు వాడడంతో పంటకు మేలు చేసే పురుగులు మృతి చెందుతాయి. నేల సారం తగ్గిపోతుంది. అందుకే రైతులు సుడోమోనస్‌ను వినియోగించి పంటలు సాగు చేసుకోవాలి.

ప్రశ్న : మీ పరిధిలో ఏయే గ్రామాలలో సేవలు అందిస్తున్నారు ?

జవాబు: రైతులకు అందుబాటులో ఉంటూ ధర్మరావుపేట, నగరంపల్లి, బస్వరాజుపల్లి గ్రామాల్లో సేవలు అందిస్తున్నా.

అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

గణపురం:

మండలకేంద్రంలోని ధర్మరావుపేట–గణపురం ప్రధాన రహదారి పక్కన వున్న విద్యుత్ స్తంభంను పూర్తిగా నిలబెట్టకుండ అర్ధంతరంగా వదిలేశారు. దీంతో విద్యుత్ స్తంభం పూర్తిగా రోడ్డుపైకి ఒరిగి ఉండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



న్యూస్ బాక్స్

ఎస్సై ప్రవీణ్‌కుమార్‌కు సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న టీఆర్‌ఎస్ నేతలు

గణపురం: గణపురం ఎస్ఐగా పని చేస్తూ సీఐగా పదోన్నతి పొంది ఆదిలాబాద్ జిల్లా భైంసాకు బదిలీపై వెళ్తున్న ఎస్ఐ కొండపాక ప్రవీణ్‌కుమార్‌ను గణపురం మండల ప్రజలు, నాయకులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. జెడ్పీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, టీఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు దివి ప్రసాద్‌నాయుడు, గణపురం పీఏసీఎస్ వైస్ చైర్మన్ పొట్ల నగేష్, టీఆర్‌ఎస్ నాయకులు గుజ్జ లక్ష్మణ్‌రావు, కోల రవిందర్, బైరగాని తిరుపతి, గంట శ్రీనివాస్ తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

హక్కుల సాధనే జేఏసీ లక్ష్యం

తెలంగాణ రైతు జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ మోర్తాల చందర్‌రావు

చిట్యాల: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడమే రైతు జేఏసీ లక్ష్యమని తెలంగాణ రైతు జేఏసీ కో కన్వీనర్ మోర్తెల చందర్‌రావు, ఉమ్మడి జిల్లాల కోకన్వీనర్ బీరం రాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రైతు సంఘం నాయకులు కోల్గూరి రాజేశ్వర్‌రావు అధ్యక్షతన రైతు జేఏసీ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ రైతుల పంటలకు పెట్టుబడి పై 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పత్తి రైతుకు ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయదారులకు ప్రభుత్వ, ప్రైవేటు అప్పుల మాఫీకోసం ప్రత్యేక చట్టం తీసుకరావాలని వారు పేర్కొన్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు మహేందర్, గొర్రె సాగర్, కోడెల సమ్మయ్య, కుంభం ముకుందరెడ్డి, బయగాని జనార్ధన్, పర్లపల్లి భద్రయ్య, లాండె సాంబశివరావు, దామెర వేన నారాయణరావు, గొల్లపల్లి ఎల్లయ్య, నేరేళ్ల సారయ్య, దూడపాక నర్సయ్య, కొక్కుల రమేష్, బొట్ల ఎలీషా, సిరిపెల్లి రాజపోశయ్య, తౌటం సుదర్శన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చందర్‌రావు

ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలి

స్పీకర్‌కు ఉపాధ్యాయుల వినతి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న స్పీకర్, సంఘం నాయకులు

భూపాలపల్లి అర్బన్: ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియను వెంటనే నిర్వహించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు స్పీకర్ సిరికొండ మధుసూదనచారిని కోరారు. సంఘం నూతన క్యాలెండర్, డైరి, జీఓ పుస్తకంను స్పీకర్ చేతుల మీదగా ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరింప చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను సంఘం నాయకులు స్పీకర్ దృష్టికి తీసుకుపోయారు. నూతన నియామకాలు చేపట్టాలని పెండిగ్‌లో ఉన్న 398 మంది ఉపాధ్యాయుల సమస్యలను, పండిట్, పీఈటీ ప్రమోషన్లు ఇవ్వాలని, కస్తూర్భా, మోడల్‌పాఠశాలలో పని చేస్తున్న టీచర్లుకు వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజనం పెట్టెందుకు, ఈఎల్‌సీ మంజూరీ చేయించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని స్పీకర్‌ను కోరారు. నాయకులు నామిని సమ్మయ్య, ప్రవీణ్, రఘు, అనిల్, రంగారావు, లక్ష్మన్, రజినికాంత్, సీతారాం పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈఓ

భూపాలపల్లి అర్బన్: జిల్లా పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఇన్‌చార్జీ విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. జిల్లా డీఈఓ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవులపల్లి సత్యనారాయణ, రేగూరి సుభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌టీయూ ముందుండి పోరాడుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధర్మయ్య, రాజ్‌కుమార్, జిల్లా, స్థానిక నాయకులు విజయ్‌భాస్కర్, రమేష్, శ్రీదేవి, శ్రీధర్, రామన్న, తిరుపతి, రాజసమ్మయ్య, నాగలక్ష్మి, మహేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ఆవిష్కరిస్తున్న, డీఈఓ, పీఆర్‌టీయూ నాయకులు

'నాయకపోడు' అర్బన్ అడ్‌హక్ కమిటీ

భూపాలపల్లి రూరల్: ఆదివాసీ నాయకపోడు అర్బన్ అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు కోట నర్సింహులు, ప్రధాన కార్యదర్శి క్రిష్టస్వామి తెలిపారు. అర్బన్ అధ్యక్షుడిగా పెరుమాండ్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా మేకల రాజు, ఉపాధ్యక్షుడిగా గంట లచ్చిమల్లు, పెరుమాండ్ల మల్లేష్, సహాయ కార్యదర్శులుగా పెరుమాండ్ల గోపాల్, భీమయ్య, గంట రాములు, కార్యవర్గసభ్యులుగా ఏదుల రవీందర్, సుధాకర్, సుదర్శన్, సదానందం, కోట లక్ష్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మేడారం జాతరలో లక్ష్మీదేవరకు గుడి ఆవరణలో ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసి గుడి కట్టించాలన్నారు. నాయక పోడు సంస్కృతిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ముంజం సారయ్య, సమ్మయ్య, శ్రీను, సాంబయ్య పాల్గొన్నారు.

పార్టీని విచ్ఛిన్నం చేయొద్దు

రేగొండ: స్వీయ నిర్ణయాలతో భూపాలపల్లి నియోజకవర్గంలోని టీఆర్‌ఎస్ పార్టీని గండ్ర సత్యనారాయణరావు విచ్ఛిన్నం చేయడం సబబు కాదని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోడెం ఉమేష్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ కోల్గురి రాజేశ్వర్‌రావు, మాటీ మండల అధ్యక్షుడు పున్నం రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల టీఆర్‌ఎస్‌లో గండ్ర సత్యనారాయణరావు నియోజక వర్గంలోని టీఆర్‌ఎస్ నాయకులను, కార్యకర్తలను ఆయోమయ పరిస్థితిలో నెట్టి వేస్తున్నారన్నారు. స్పీకర్‌కు సమాచారం లేకుండానే పార్టీ కార్యక్రమాలను చేపట్టడడం సరికాదన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం చేసిన నాయకులతో మమేకమై గండ్ర సత్యనారాయణరావు ముందుకు సాగాలని కోరారు. ఆయన వెంట మటిక సంతోష్, ఊకంటి వీరారెడ్డి, పనికల రాజేందర్, సాదు సారంగపాణి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

More transpiration leads more rainfall



Sura Satyanarayana
Principal,
Minority Residential School,
Serilingampally

TRANSPORTATION
THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions you would suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

10th Class Special
Biology (EM)

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1	2) 4	3) 3	4) 3	5) 2	6) 4
7) 2	8) 2	9) 2	10) 1	11) 3	12) 2
13) 1	14) 2	15) 3	16) 1	17) 1	18) 1
19) 2	20) 3	21) 1			

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
    సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసమ్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
    సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
    సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005 బి) 2006
    సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్ బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100 బి) 1000
    సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా బి) టిప్
    సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం బి) సునామీ
    సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన బి) 200 పైన
    సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ బి) భూపాతం
    సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
    సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010 బి) 1990-2000
    సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
    సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా బి) కొలంబో
    సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి 2) డి 3) ఎ 4) డి 5) ఎ
6) డి 7) డి 8) బి 9) డి 10) ఎ
11) బి 12) ఎ 13) ఎ 14) డి 15) సి
16) ఎ 17) డి 18) బి 19) డి 20) బి
21) బి 22) ఎ 23) బి 24) ఎ 25) సి
26) బి 27) డి 28) సి 29) ఎ 30) సి
31) బి 32) డి 33) డి 34) డి 35) సి
36) ఎ 37) బి 38) ఎ 39) ఎ 40) బి
41) డి 42) సి 43) బి

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్
ప్రత్యేకం


గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలిలోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి


కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



త్రికోణాలు: 28

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

కోల్‌బెల్ట్: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రయోజనాల కోసం గత మూడేళ్లుగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లాస్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ చింతల భారతిరెడ్డి అధ్యక్షత వహించగా స్పీకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి, అసోసియేషన్ క్యాలెండర్‌ను స్పీకర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీతం ఈ స్థాయిలో పెరుగుతుందని అంగన్‌వాడీలు ఊహించలేదన్నారు. సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, అసోసియేషన్ నాయకురాలు భిక్షమమ్మ, సుమాంజలి, విజయలక్ష్మి, అనిత, భారతి, సరోజన, టీఎన్‌టీఉ నాయకులు శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న స్పీకర్ మధుసూదనాచారి

భక్తులకు మెరుగైన సౌకర్యాలు


మాట్లాడుతున్న కాక లింగయ్య

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరలో భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ కాక లింగయ్య అన్నారు. ఆదివారం ఆయన మేడారంలో విలేకర్లతో మాట్లాడారు. జిల్లా పునర్విభజన అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తొలిసారిగా జరిగే మహాజాతరను విజయవంతం చేసేందుకు జిల్లా అధికార యంత్రం కృషి చేస్తోందన్నారు. పోలీసులు, జిల్లా అధికార యంత్రాంగం, ఆదివాసీ పూజారులు, యువకుల సమన్వయంతో జాతరను సక్సెస్ చేయనున్నట్లు తెలిపారు. గద్దెల ప్రాంగణంలో భక్తులు ఇబ్బందులు పడకుండా దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. జాతర సమీపిస్తుడడంతో దేవతలకు మొక్కులు చెల్లించేందుకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవాదాయశాఖ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

మహబూబాబాద్ రూరల్: కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఈ వేసవి సెలవుల్లోనే పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.బాలకుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని నలంద డిగ్రీ కాలేజీలో ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లోనే ప్రమోషన్లు కల్పించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల ఫీజులను నియంత్రించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ప్రతి ఏడాది 10 శాతం పెంపుదల సిఫారసులను ఖండిస్తున్నామన్నారు.

క్యాంపు కార్యాలయ స్థలం పరిశీలించిన కలెక్టర్

కోల్‌బెల్ట్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ ఆకునూరి మురళి ఆదివారం పరిశీలించారు. మంజూర్‌నగర్ వద్ద ప్రభుత్వం రెండున్నర ఎకరాల స్థలాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవనాలను నిర్మించేందుకు కేటాయించారు. దీంతో భవన నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం టెండర్లు పూర్తి చేసిందని, ఆరు నెలల్లో పనులను పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బీ డీఈ రమేష్‌ను కలెక్టర్ ఆదేశించారు.


కేటాయించిన స్థలంను పరిశీలిస్తున్న కలెక్టర్

వనదేవతలను దర్శించుకున్న త్రిపుర డీజీ


సమ్మక్క గద్దె వద్ద పూజలు చేస్తున్న త్రిపుర డీజీ నాగరాజు

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మలను త్రిపుర డీజీ నాగరాజు సతీసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గోవిందరాజు, పగిడిద్దరాజులను కూడా దర్శించుకున్నారు. దేవతల దర్శనానికి మేడారం వచ్చిన డీజీకి ఆలయ సంప్రదాయబద్ధంగా పూజారులు గద్దెలపై స్వాగతం పలికారు. కండువాకప్పి సన్మానించారు. పూజారులు దగ్గరుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల పసుపు, కుంకుమ, ఎత్తు బంగారం(బెల్లం) ప్రసాదంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజన జాతర విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాలాజీ, తాడ్వాయి ఎస్సై కరుణాకర్‌రావు బందోబస్తు నిర్వహించారు.

దళారుల జేబులు నింపుతున్న 'కాళేశ్వరం' పనులు

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్
- కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన
- అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కయ్యారని ఆరోపణ


బ్యారేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అప్పం కిషన్

మహదేవపూర్(మంథని): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో భారీ అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆరోపించారు. ఆదివారం మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఐబీ విశ్రాంతి భవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలతోపాటు కన్నెపల్లి పంప్‌హౌస్, సుందిళ్ల బ్యారేజీ భూసేకరణలో రెవెన్యూ, నీటిపారుదలశాఖ అధికారులు, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. మండలంలోని కుదురుపల్లి, ఎడపల్లి, మహదేవపూర్, బ్రాహ్మణపల్లి, బొమ్మాపూర్, బెగులూర్, సూరారం, మేడిగడ్డ శివారుల్లోని నాణ్యమైన భూములను దొర్జన్యంగా లాక్కున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేతో పాటు టీఆర్ఎస్ నాయకులు బినామీ ఏజెన్సీలతో రైతుల నుంచి భూములు సేకరించి అధిక ధరకు ప్రభుత్వానికి అమ్ముతున్నారని ఆరోపించారు. స్థానిక రైతులను భయభ్రాంతులకు గురి చేసి పోలీసులతో బెదిరించి అర్ధరాత్రి ములుగు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో దొంగతనంగా రిజిస్ట్రేషన్లు చేయించారని ఆరోపించారు. పనులు చేపట్టిన మెగా, ఎల్ఎన్‌టీ, అఫ్కాన్ సంస్థల ప్రతినిధులు రైతుల వద్ద భూములు కొనుగోలు చేసినట్లు తమ వద్ద పూర్తి సాక్ష్యాలున్నాయని, రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.20 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ ప్రకటించకపోవడాన్ని తప్పుపట్టారు. ముంపు గ్రామాలపై ఇప్పటి వరకు స్పష్టత లేదన్నారు. జిల్లా నాయకులు తిరుపతి, మహేష్ ఉన్నారు.

ఐటీడీఏ ఆఫీస్‌కు కొత్త హంగులు

- కార్యాలయంలో సమ్మక్క, సారలమ్మ తల్లుల చిత్రపటాలు
- జనవరి 10న కార్యాలయ పునఃప్రారంభానికి సన్నాహాలు
- రానున్న డిప్యూటీ సీఎం కడియం, మంత్రి చందూలాల్ ?
- రూ.50 లక్షలతో ఆధునీకరణ


ముస్తాబైన ఐటీడీఏ కార్యాలయం

ఏటూరునాగారం: సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) కార్యాలయం నూతన హంగులు, సౌకర్యాలతో ముస్తాబవుతోంది. ఇటీవల రూ.50 లక్షల నిధులతో చేపట్టిన ఐటీడీఏ కార్యాలయం భవనం ఆధునీకరణ పనులు పూర్తి కావొచ్చాయి. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఐటీడీఏ కార్యాలయంలో అదనపు సౌకర్యాలు కల్పించడంతోపాటు రంగులు వేసి అందంగా ముస్తాబు చేస్తున్నారు. దినదినతోడు కార్యాలయంలోని సెక్షన్ అధికారుల గదులకు కూడా మరమ్మతులు చేశారు. కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద వనదేవతల గద్దెల చిత్ర పటాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను ఆకట్టుకునే విధంగా గోడలపై చిత్రాలను వేయించాలని నిర్ణయించారు. ఐటీడీఏకు వచ్చే గిరిజనులకు ఆహ్లాదకరమైన చిత్రపటాలు కనువిందు చేసే విధంగా ఉండాలని భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రముఖ చిత్రకారులను పిలిపించబోతున్నారు. ఐటీడీఏ ప్రాంగణంలో ప్రహరీ ఎత్తు పెంచడంతోపాటు, కార్యాలయం చుట్టూ గార్డెనింగ్, విద్యుత్‌దీపాల అలంకరణ చేస్తున్నారు. జనవరి 10న ఐటీడీఏ కార్యాలయాన్ని పునఃప్రారంభించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, గిరిజన సంక్షేమశాఖ అజ్మీర చందూలాల్‌ను ఆహ్వానిస్తున్నట్లు సమాచారం. వారి చేతుల మీదుగా కార్యాలయం ప్రారంభించాలనే ఉద్దేశంతో పనులు ముమ్మరంగా సాగిస్తున్నారు. పనులు పూర్తి స్థాయిలో జనవరి 5 వరకు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అందరికీ సౌకర్యంగా ఉండేలా చూస్తాం..

పునఃనిర్మాణంలో భాగంగా అధికారులు, గిరిజన ప్రజలకు కార్యాలయం సౌకర్యంగా ఉండేలా చూస్తున్నాం. గిరిజన సంప్రదాయాలు, సంస్కృతికి నిలయంగా ఐటీడీఏ ఉండాలనే ఉద్దేశంతో తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం. నూతన సంవత్సరంలో కొత్త రూపంతో ఉన్న ఐటీడీఏలో నూతన ఉత్సాహంతో పనిచేసేలా ఉండాలి. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం.

జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు 'కేంబ్రిడ్జి' విద్యార్థి


శ్రావణ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

కాటారం: మండల కేంద్రంలోని కేంబ్రిడ్జి పాఠశాలకు చెందిన ఇనుముల శ్రావణ్ అనే విద్యార్థి జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. గత నవంబర్ 20న హైద్రాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రావణ్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో నిర్వాహకులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. జనవరి 1 నుంచి 10 వరకు ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో శ్రావణ్ పాల్గొననున్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి శ్రావణజాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షిస్తూ మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్‌ను కరస్పాండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది షకీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం(2018)లో ఆశలు నెరవేర్చాలని, హామీలను అమలు చేయాలని సింగరేణి కార్మికులు కోరుతున్నారు. 2017లో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారసత్వ ఉద్యోగాల(కారుణ్య) నియామకాలు చేపట్టాలని, సొంతింటి కల నెరవేర్చాలని, సంక్షేమంపట్ల శ్రద్ధ వహించాలని వేడుకుంటున్నారు.

–సాక్షి నెట్‌వర్క్



ఆశలు నెరవేరాలి

కార్పొరేటు వైద్య సౌకర్యం కల్పించాలి



తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న యాజమాన్యం, మాపిల్లల పెళ్లయ్యేంతవరకు కూడా వారికి వైద్య సౌకర్యం అందేలా చూడాలి. ఉన్నత చదువులు చదివే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆర్థికంగా కుంగిపోవాల్సి వస్తోంది. కార్మికుల పిలల్లకు రెండో కాన్పు ఉచితంగా చేస్తున్న యాజమాన్యం పుట్టిన చిన్నారులను వైద్యం అందించక బయటకు పంపిస్తోంది.

– జక్కుల దామోదర్‌రావు, ఈపీ ఫిట్టర్, రామగుండం–3 ఏరియా

వేజ్, డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ కల్పించాలి



రోడ్డు ప్రమాదంలో కింద పడి గాయాలపాలయ్యాను. చికిత్స పొంది వచ్చాక ఈపీ ఆపరేటర్ నుంచి జనరల్ మజ్దూర్‌గా డిజిగ్నేషన్ ఇచ్చారు. దీంతో ప్రతినెలా రూ. 20వేల వేతనం తక్కువగా వస్తోంది. ఇలాంటి విధానాన్ని ఎత్తివేసి వేజ్ ప్రొటెక్షన్, డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ కల్పించాలి.

– కొండిళ్ల రాజమల్లు, జనరల్‌మజ్దూర్, రామగుండం–2 ఏరియా

అర్హత కలిగిన వారందరిని అన్‌ఫిట్ చేయాలి



సింగరేణిలో అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల సమస్యను వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి. మెడికల్ బోర్డులో వైద్య పరీక్షలు నిష్పక్షపాతంగా జరిపి, వాస్తవానికి అనారోగ్యానికి గురైన కార్మికులను అన్‌ఫిట్ చేసి వారి కుటుంబంలో అర్హత కలిగిన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలి. సర్ఫేస్‌లో సైతం విధులు నిర్వహించే పరిస్థితి లేని వారిని ఫిట్ చేయటం, వాస్తవానికి దూరంగా ఉన్నవారిని అన్‌ఫిట్ చేయటం అనేది జరుగకుండా చూడాల్సిన భాద్యత పాలక ప్రభుత్వం, యాజమాన్యంపై ఉంది.

-సురిమిల్ల శ్రీనివాస్, కేటీకే 6వ గని కార్మికుడు

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



సింగరేణిలో రోజురోజుకూ కార్మికుల సంఖ్య తగ్గుతోంది. ఉత్పత్తి లక్ష్యం మాత్రం పెరుగుతోంది. తక్కువ సంఖ్యలో మేమున్నా ఉత్పత్తి లక్ష్యాలను మొక్కవోని ధైర్యంతో సాధిస్తున్నాం. నూతన సంవత్సరంలో కార్మికుల చిరకాల కోరికైన సొంతింటికలను నెరవేర్చాలి. వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించాలి. సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని కుటుంబ సభ్యులందరికీ అందించాలి.

– బొప్పిశెట్టి సత్యనారాయణ, వెల్డర్, మెయిన్‌వర్క్‌షాప్, కార్పొరేట్ ఏరియా

వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి



నూతన సంవత్సరంలోనైనా వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి. గత 19 సంవత్సరాలుగా నిలిచిపోయి 2016 లో మళ్లీ తెరమీదికి వచ్చాయి. కానీ ఇప్పటిదాకా అమలు చేయడంలేదు. కనీసం ఈ సంవత్సరమైనా అమలు చేయాలి. కార్మిక కు టుంబాలు అవస్థ పడుతున్నాయి. యాజమాన్యం ఎస్ఎల్‌పీ అమలుచేసినట్లుగానే వారసత్వ ఉద్యోగాలు (కారుణ్యనియామకాలు) వీలైనంత త్వరగా ఇవ్వాలి.

–ఎండీ హనీఫ్, జనరల్ మజ్దూర్, వీకే–7షాఫ్ట్, కొత్తగూడెం ఏరియా

ఇల్లెందుకు పూర్వవైభవం తీసుకురావాలి



సింగరేణి పుట్టినిల్లైన ఇల్లెందు ఏరియాలో ప్రభుత్వం నూతన బొగ్గుబావులను త్వరితగతిన ప్రారంభించి పూర్వ వైభవం తీసుకురావాలి. గుండాల మండలం ప్రాంతాల్లో బొగ్గ నిక్షేపాలు అనేకంగా ఉనట్లు యాజమాన్యం గుర్తించిన విషయం విదితమే. ఆయా ప్రాంతాల్లోని భూనిర్వాసితులకు మెరుగైన పరిహారం అందించి వెంటనే గనులను ప్రారంభించాలి. నూతన గనులు వస్తేనే ఇల్లెందు ఏరియాకు మంచి భవిష్యత్ ఉంటుంది.

–సముద్రాల లక్ష్మణ్‌రావు, స్టోర్స్ కార్మికుడు, ఇల్లెందు ఏరియా

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

సీఎండీ శ్రీధర్

సింగరేణి(కొత్తగూడెం): కొత్త సంవత్సరంలో సింగరేణి మరిన్ని విజయాలు సాధించనుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నడిమిట్ల శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. యాజమాన్యం కార్మికుల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనుందని వివరించారు. సింగరేణీయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 3 ఏళ్లలో సగటున 3 శాతం వృద్ధిరేటును సాధించిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కొత్తగా 12 గనులు రానున్నాయని, రానున్న 5 ఏళ్లకాలంలో సింగరేణి 850 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోనుందని వివరించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కూడా అత్యుత్తమ పీఎల్ఎఫ్ సాధిస్తూ డిసెంబర్ నెలలో జాతీయస్థాయిలో 4వస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఇదే ఒరవడితో 2017–18 ఆర్థిక సంవత్సర వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కృషిచేయాలని కోరారు.

ఆస్పత్రులకు ఔట్‌సోర్సింగ్ పోస్టులు..

295 పారామెడికల్ ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): సింగరేణి సంస్థలోని ఏరియా ఆస్పత్రుల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో సిబ్బందిని భర్తీ చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇప్పటి వరకు సింగరేణిలోని అన్ని భూగర్భ గనులు, ఓపెన్‌కాస్టు, కాలనీల్లో మాత్రమే ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. సింగరేణివ్యాప్తంగా ఇప్పటికే ఉపరితల పనులతోపాటు భూగర్భ గనుల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పలు పనులు చేపడుతున్నారు. వాహనాల వినియోగం, పారిశుధ్య పనులు, గెస్ట్ హౌస్‌ల నిర్వహణ, సివిల్ పనులు, ఓబీ వెలికితీత తదితర పనులను ఇప్పటికే సింగరేణి సంస్థ ప్రైవేట్ రంగానికి అప్పగించగా ఔట్‌సోర్సింగ్ విధానంతో పనులు చేపడుతున్నారు. గతంలో సింగరేణి ఆస్పత్రుల్లో ప్రైవేట్ సిబ్బందితో పనులు చేయించగా కార్మిక సంఘాల జోక్యంతో నిలుపుదల చేసింది. తాజాగా సింగరేణి వ్యాప్తంగా 295 మంది పారామెడికల్ సిబ్బందిని ప్రధాన ఆస్పత్రులలో నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. 128 మంది స్టాఫ్ నర్సులు, 15 మంది ల్యాబ్‌టెక్నీషియన్‌లు, 80 మంది వార్డు బాయ్‌లు, 45 మంది ఆయాలు, 10 మంది ఈసీజీ, టుడీఈకో, టీఎన్‌టీ, హోల్డరు టెక్నీషియన్‌లు, నలుగురు డయాలసిస్ టెక్నీషియన్‌లను, 8 మంది బ్లడ్ బ్యాంక్ టెన్నిషియన్‌లు, ఏడుగురు వెంటిలేటర్ టెక్నిషియన్లను నియమించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల నుంచి దరఖాస్తులను కూడా ఆహ్వానించింది.

వేతనాలు ఇలా..

295 మందికి తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఇచ్చిన జీఓ ప్రకారం వీరందరికి జీతాలు ఇవ్వనున్నారు. స్టాఫ్ నర్సులకు రూ. 20వేలు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, ఈసీజీ, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, వెంటిలేటర్ టెక్నీషియన్‌లకు రూ. 15వేలు, వార్డు బాయ్, ఆయాలకు రూ. 12వేల చొప్పున జీతాలు ఇవ్వనున్నారు. సంవత్సర కాలానికి రూ. 6.50 కోట్లతో ఈ టెండర్లు పిలిచారు. జీజేఆర్ ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ, గార్డ్స్ మెనేజ్‌మెంట్ సర్వీసెస్, ఎస్ఎస్‌వీ క్రియేషన్ సంస్థ టెండర్లు వేశాయి.

3,157 మందికి ఎస్ఎల్‌పీ ప్రమోషన్లు


కార్మికులకు నూతన సంవత్సర కానుక

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం కార్మికులకు నూతన సంవత్సర కానుకగా సర్వీస్ లింక్‌డ్(ఎస్ఎల్‌పీ) ప్రమోషన్ ఇచ్చింది. భూగర్భ గనుల్లో పనిచేసేవారికి ప్రతీ ఏడు సంవత్సరాలకు ఒకసారి, సర్ఫేస్‌లో పనిచేసేవారికి ప్రతీ ఎనిమిదేళ్లకోసారి ఈ పదోన్నతులు ఇస్తోంది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లోని 3,157 మంది కార్మికులకు ప్రమోషన్ కల్పిస్తూ ఆదివారం యాజమాన్యం సర్క్యూలర్ జారీ చేసింది.

ఏరియా	ప్రమోషన్ పొందిన కార్మికుల సంఖ్య
కొత్తగూడెం కార్పొరేట్	63
కొత్తగూడెం ఏరియా	188
మణుగూరు	136
ఇల్లెందు	83
రామగుండం–1	400
రామగుండం–2	170
రామగుండం–3	235
భూపాలపల్లి	490
శ్రీరాంపూర్	1040
మందమర్రి	272
బెల్లంపల్లి	80
మొత్తం	3,157



డ్రెయినేజీ నిర్మించాలి



కాటారం: మల్హర్ మండలంలోని అన్నారంపల్లిలో డ్రెయినేజీ లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. మురుగునీరు రోడ్డు పక్కనే నిల్వ ఉండటంతో దోమలు వ్యాపించి రోగాల భారిన పడాల్సి వస్తోంది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. డ్రైనేజీ నిర్మించి మురుగునీటి సమస్యను పరిష్కరించాలి.

–పంపినవారు: సంతోష్, అన్నారంపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

లోకల్ వాయిస్

మరమ్మతులు చేపట్టాలి



కాటారం: మండలంలోని దామెరకుంట నుంచి గంగారం వరకు రహదారి గుంతల మయంగా మారిపోయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రాత్రి పూట గుంతలు గమనించక ప్రమాదాలకు గురి అవుతున్నారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి.

– శశి, విలాసాగర్

డీఎస్పీని కలిసిన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్



డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అప్పం కిషన్

కాటారం: కాటారం సబ్ డివిజన్ డీఎస్పీ కేఆర్‌కే ప్రసాదరావును ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రస్తుత పరిస్థితులపై డీఎస్పీతో చర్చించారు. గ్రామాల్లో యువత పెడదారి పట్టకుండా పోలీస్ శాఖ చేపడుతున్న సేవలు అభినందనీయం అని కిషన్ కొనియాడారు. యువతను ప్రోత్సహించే విధంగా రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని అట్టి కార్యక్రమానికి హాజరై తమ అమూల్యమైన సందేశం, సలహాలు ఇవ్వాలని కిషన్ ఈ సందర్భంగా డీఎస్పీని కోరారు.

కంప్యూటరీకరణ జాడేదీ?

- గ్రామపంచాయతీల్లో నిరుపయోగంగా మారిన కంప్యూటర్లు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్
- భద్రత, విద్యుత్, ఇంటర్నెట్ సమస్యలే ప్రధాన కారణం



రేగులగూడెం గ్రామపంచాయతీ భవనం

కాటారం:

గ్రామ పంచాయతీలను ఆధునికీకరణ దిశగా తీసుకెళ్లాలన్న ఆలోచనతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామపంచాయతీల కంప్యూటీకరణ వ్యవస్థ ముందుకు సాగడం లేదు. ప్రభుత్వ ఆదేశాలు జారీ అయ్యి మూడేళ్ల కాలం గడుస్తున్నా ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల్లో మాత్రం అటు దిశగా చర్యలు కొనసాగడం లేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా గత మూడేళ్ల క్రితం గ్రామ పంచాయతీల ల్లో పూర్తి స్థాయిలో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తేవాలని సరికొత్త ఆలోచనతో ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి గ్రామపంచాయతీలో కంప్యూటర్ ఏర్పాటు చేసి పంచాయతీకి సంబంధించిన పన్నుల జమ, ఖర్చు, నిధుల సేకరణ, రశీదుల వితరణ, గ్రామపంచాయతీ ద్వారా అందించే ఇతరత్రా సేవలను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే అందించేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆరు నెలలు గడిచిపోతున్నా ప్రభుత్వ ఆదేశాలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయిన మూడు నెలలకు ఆయా గ్రామపంచాయతీలకు హుటాహుటిన కంప్యూటర్లు చేరుకున్నప్పటికీ వాటి నిర్వహణ మాత్రం ప్రారంభంచ లేకపోయారు.

మండలంలో ఒకే ఒక్క జీపీలో సేవలు....

మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా అధికారులు వాటిని ఎనిమిది క్లస్టర్లుగా విభజించి కంప్యూటరీకరణ చేయాలని భావించారు. ఒక్కొక్క క్లస్టర్ పరిధిలో మూడు గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు. వీటిలో కాటారం, చింతకాని, చిద్నెపల్లి గ్రామ పంచాయతీలు మాత్రం ఒక్కొక్క క్లస్టర్లుగా ఉండగా ధన్వాడ క్లస్టర్ పరిధిలో ధన్వాడతో పాటు శంకరాంపల్లి, రేగులగూడెం, గుమ్మాళ్లపల్లి క్లస్టర్ పరిధిలో గుమ్మాళ్లపల్లి, ఒడిపిలవంచ, ఆదివారంపేట, గంగారం క్లస్టర్ పరిధిలో గంగారం, విలాసాగర్, ధర్మాసాగర్, కొత్తపల్లి క్లస్టర్ పరిధిలో కొత్తపల్లి, అంకుషాపూర్, బయ్యారం, దామెరకుంట క్లస్టర్ పరిధిలో దామెరకుంట, గుండ్రాత్‌పల్లి, జాదారావుపేట జీపీలు విభజించారు. ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామపంచాయతీలో గత కొంత కాలం క్రితం కంప్యూటర్లు మంజూరయ్యాయి. ఒక్క కాటారంలో తప్ప మండలంలోని ఏ క్లస్టర్‌లో కంప్యూటర్లు బిగింపునకు నోచుకోలేదు. కాటారం గ్రామపంచాయతీలో కంప్యూటర్ ఏర్పాటు కొన్ని రోజులు సేవలందించినప్పటికీ ప్రస్తుతం సేవలు అందుబాటులో లేవు. మిగితా క్లస్టర్‌లకు కేటాయించిన కంప్యూటర్లు ఎంపీడీఓ కార్యాలయానికే పరిమితమై లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనం వృథాగా మారిపోయేలా ఉంది.

భద్రత, విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యాల లేమితోనే...

మండలంలో 18 గ్రామపంచాయతీలకు గాను 13 జీపీలకు మాత్రమే స్వంత భవనాలు ఉన్నాయి. దీంతో పాటు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలకు పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో లేకపోవడం కంప్యూటరీకరణకు అడ్డుగా మారుతున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. అంతే కాకుండా రోజులు గడుస్తున్నా కంప్యూటర్ ఆపరేటర్ల నియామకం కూడా చేపట్టకపోవడం కంప్యూటరీకరణ పై ఉన్నతాధికారుల అలసత్వం కొట్టచ్చినట్లు కనిపిస్తుంది. ఏదైమైనా ప్రభుత్వం ఓ సరికొత్త ఆలోచనా విధానంతో ప్రవేశపెట్టిన గ్రామపంచాయతీల కంప్యూటరీకరణ మాత్రం మరికొన్ని రోజులు ఆగితే జాడ లేకుండా పోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు కంప్యూటరీకరణపై దృష్టి సారించి ఆన్‌లైన్ సేవలు అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకొస్తాం



గ్రామపంచాయతీలను ఈ–పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. పలు కారణాలతో కొన్ని గ్రామపంచాయతీల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రావడం లేదు. త్వరలోనే ఆన్‌లైన్ ద్వారా సేవలు అందేలా చర్యలు తీసుకుంటాం.

– చంద్రమౌళి, జిల్లా పంచాయతీ అధికారి

వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు



ప్రధాన కూడలిలలో వేడుకల్లో పాల్గొన్న డీఎస్పీ ప్రసాద్‌రావు

కాటారం: యువత మత్తుపదార్థాలు, మద్యానికి దూరంగా ఉండి నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. యువత వేడుకల పేరిట హద్దు మీరవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ కొడుకులపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని వాటిని దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. సంతోషంగా వేడుకలు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ చింతల శంకర్‌రెడ్డి, ఎస్సైలు కిరణ్, జహీర్‌ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

టీఆర్ఎస్ గండికామారం గ్రామశాఖ అధ్యక్షుడి మృతి

మహాముత్తారం: మండలంలోని గండికామారం టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జిట్ట రాజేష్ (45) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యులను మంథని ఎమ్మెల్యే సతీమణి పుట్ట శైలజ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.2వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఆమె వెంట మహాముత్తారం జెడ్పీటీసీ మందల రాజిరెడ్డి, టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మార్క రాము, నాయకులు కొర్లళ్ల లక్ష్మారెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మన కాటారం



సాక్షి
జయశంకర్
సోమవారం | జనవరి | 1 | 2018

అనాథాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న డీఎస్పీ ప్రసాద్‌రావు

కాటారం: మండల కేంద్రంలోని తిమోతీ బాయ్స్ హోమ్ అనాథ ఆశ్రమంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. పాలిటెక్నిక్ కళాశాల, గాయత్రి కళాశాల విద్యార్థుల సాకారంతో అనాథ విద్యార్థులకు దుస్తులు, ఖర్చుల కోసం కొంత మేర డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు, యువత అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త ఆలోచనా విధానంతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరికి శుభం జరిగి సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎస్సై–2 జహీర్ ఖాన్, గాయత్రి కళాశాల యాజమాన్యం వెంకటేశ్వర్లు, సంతోష్, రాందాస్, అనాథశ్రమం నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలను విజయవంతం చేయాలి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ వర్గీకరణ కోసం నేటి నుంచి 5వ తేదీ వరకు ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో చేపట్టే ఉపవాస దీక్షలను విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జీ బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నోముల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంబాల చంద్రమౌళి, రేనుకుంట్ల కొమురయ్య, మొలుగూరి రవీందర్, కోలేపాక రవీందర్, చందర్, సురేష్, రాజన్న, బాబు, సత్యనారాయణ, బట్టువిజయ్, రమేష్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



బెల్లంకొడ కిష్టయ్య,
సర్పంచ్, కొర్లకుంట
అంశం: గ్రామ పంచాయతీ అభివృద్ధిపై

మహాముత్తారం:

ప్రశ్న: గ్రామసభలు నిర్వహిస్తున్నారా?

జవాబు: ప్రతీ మూడునెలల కొకసారి గ్రామసభలు నిర్వహిస్తున్నాం. గ్రామపంచాయతీలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై తీర్మాణాలు చేశాం. అందులో కొన్ని బోరుబావులకు మరమ్మతులు చేపట్టాం.

ప్రశ్న: కొత్తగా ఏమైనా పనులు చేపట్టనున్నారా?

జవాబు: గ్రామంలోని ప్రధానవీధిలో వార సంత నిర్వహించడం వలన ప్రజలకు వాహన దారులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. త్వరలో గ్రామసభ నిర్వహించి గ్రామంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడానికి తీర్మాణం చేసి మార్కెట్‌ను గ్రామసమీపంలోనికి మార్చనున్నట్లు తెలిపారు.

ప్రశ్న: గ్రామంలో పారిశుద్ధ్యం ఎలా నిర్వహిస్తున్నారు?

జవాబు: గ్రామంలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నాం. గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు చేతిపంపుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. మురికి కాల్వలను శుభ్రంచేస్తూ రోడ్లపైకి మురిగు నీరు చేరకుండా ప్రత్యేక చొరవ చూపుతున్నాం.

కాళేశ్వరంలో భక్తుల సందడి

కాళేశ్వరం: పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. రెండు రోజులు వరుసగా సెలవులు రావడంతో తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. త్రివేణి సంగమ గోదావరిలో పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామి వారి గర్భగుడిలో ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. శుభానందదేవి ఆలయంలో మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. దీంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.



త్రివేణి సంగమ గోదావరిలో పవిత్ర స్నానాలు చేస్తున్న భక్తులు

న్యూస్ బాక్స్

మంచినీటి సమస్య తీర్చాలి

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం గ్రామంలో గత 3 నెలలుగా పంపులు రాకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకొని మంచినీటి సమస్యను తీర్చి మహిళలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ బోర్ల గూడెం గ్రామ కమిటీ

మహాముత్తారం: కాంగ్రెస్‌పార్టీ బోర్లగూడెం గ్రామశాఖ ఎన్నికలను మండలపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నవరాంనాయక్, ఉపాధ్యక్షుడిగా గుండాల మహేందర్, సెక్రటరీగా సాంబశివారెడ్డి, ప్రధానకార్యదర్శిగా పిట్టల మొండి, గౌరవఅధ్యక్షులుగా ఐర్నేని భాస్కర్‌రావును ఎన్నుకోగా మరికొంతమందిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగమల్ల దుర్గయ్య, బోర్లగూడెం మాజీ ఎంపీటీసీ వావిల్ల పాపయ్య, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పురుశోత్తం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

మంథని ఎమ్మెల్యే పుట్ట మధు

మల్హర్:

టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మారుమూల అటవీ గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ఆదివారం మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మధు మాట్లాడారు. తాడిచర్ల నుంచి వెలిశాల, అందుగలతండా మీదుగా జమ్మికుంటకు రోడ్డు నిర్మాణానికి రూ. 9కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈరోడ్డు ఏర్పాటుతో తాడిచర్ల, మల్లారం, పెదతూండ్ల తదితర గ్రామాల్లో మిర్చి, పత్తి పండించిన రైతులకు తెలంగాణలోనే అతి పెద్ద మార్కెటైన జమ్మికుంటకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం మెరుగవుతుందన్నారు. తాడిచర్ల, శాత్రజ్‌పల్లి మీదుగా అన్సాన్‌పల్లి వరకు రోడ్డు ఏర్పాటుకు సైతం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మపల్లి మానేరు మీదుగా జయశంకర్ జిల్లా తాడిచర్ల వరకు చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన మూడున్నర సంవత్సరాల కాలంలోనే నియోజకవర్గ పరిధిలో ఆయా మండలాల్లో ప్రతి గ్రామానికి రోడ్డు, వంతెన నిర్మాణాలు చేపడుతూ గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్నామని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ పాలన హయంలో చీకటి పాలన సాగిందిని, మంథని నియోజవర్గ అభివృద్ధిని అడ్డుకోని అభివృద్ధి నిరోధకులుగా ఇక్కడి నాయకులు మిగిలిపోయారన్నారు. సరిహద్దు గ్రామాలు, జిల్లాలను అనుసంధానం చేసే రోడ్లను, వంతెనలు ఏర్పాటుకు ఏనాడూ కృషిచేసింది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంతమొంది టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే నియోజక వర్గంలోని ప్రతి గ్రామంఅభివృద్ధి చెందుతోందన్నారు. అలాగే ప్రతి మండలంలో డబుల్ రోడ్డు ఏర్పాట్లు సాగుతున్నాయని పేర్కొన్నారు. మండలంలోని తాడిచర్ల పెదతూండ్ల కిషన్‌రావుపల్లి అటవీ ప్రాతంలో మీదుగా నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణానికి, ప్రస్తుతం చేపట్టబోయే అందుగులతండా రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అనుమతులను తీసుకొచ్చి సాధ్యమైనంత తర్వరగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం కిషన్‌రావుపల్లిలో పనులు సాగుతున్నట్లు అయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు గోనె శ్రీనివాస రావు, మండల రాజిరెడ్డి, రైతు సమితి మండల కన్వీనర్ బుడిగ శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాజోద్దిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్కపాక సమ్మయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ కామబాపు, నాయకులు చెప్యాల రామరావు, మల్క సూర్యప్రకాష్‌రావు, దేవిర్నేని రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట మధు

ఉపాధ్యాయ బదిలీలు వెంటనే చేపట్టాలి

స్పీకర్‌కు ఉపాధ్యాయుల వినతి

భూపాలపల్లి అర్బన్: ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియను వెంటనే నిర్వహించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు స్పీకర్ సిరికొండ మధుసూదనచారిని కోరారు. సంఘం నూతన క్యాలెండర్, డైరి, జీఓ పుస్తకంను స్పీకర్ చేతుల మీదగా ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరింప చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను సంఘం నాయకులు స్పీకర్ దృష్టికి తీసుకుపోయారు. నూతన నియామకాలు చేపట్టాలని పెండిగ్‌లో ఉన్న 398 మంది ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలిని స్పీకర్‌ను కోరారు. నాయకులు నామిని సమ్మయ్య, ప్రవీణ్, రఘు, అనిల్, రంగారావు, లక్ష్మన్, రజినికాంత్, సీతారాం పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న స్పీకర్, సంఘం నాయకులు

మృతురాలి కుటుంబానికి పుట్ట శైలజ పరామర్శ

కాటారం: మండలంలోని ధర్మాసాగర్‌లో ఇటీవల పొట్ల పోసమ్మ మృతి చెందగా ఆమె కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే పుట్ట మధు సతీమణి, మంథని సర్పంచ్ పుట్ట శైలజ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్ట లింగమ్మ చారిటెబుల్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పుట్ట శైలజ వెంట ఎంపీటీసీ సభ్యుడు కుమ్మరి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి భూపెల్లి రాజు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అధ్వానంగా డ్రెయినేజీ



ములుగురూరల్: ములుగు మండలకేంద్రంలోని వంద పడకల ఏరియా ఆస్పత్రి ఎదుట ఉన్న డ్రెయినేజీ చెత్తా చెదారంతో నిండిపోయింది. వ్యర్థాలతో మురుగు ఒక దగ్గర నిలిచిపోవడంతో తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో చుట్టుపక్కల ఉన్న దుకాణాల యజమానులు, రోగులు అవస్థలు పడుతున్నారు.

– జక్కుల రాజుయాదవ్. ములుగు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705074445

గ్రీటింగ్‌కార్డులు కనుమరుగు

- సోషల్ మీడియాలోనే శుభాకాంక్షలు
- వాట్సప్, ఫేస్‌బుక్‌లతో హల్‌చల్
- పాశ్చాత్య సంస్కృతితో మునిగి తేలిన యువత
- ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

వెంకటాపురం(ఎం):

నూతన సంవత్సరం వచ్చిందంటే ఒకప్పుడు గ్రామాల్లో గ్రీటింగ్ కార్డులు సందడి కనిపించేది. రకరకాల గ్రీటింగ్ కార్డులను కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీ పడేవారు. రెండు మూడు రోజుల ముందునుంచి చిన్నారులు గ్రీటింగ్‌లు తయారు చేయడం, కొనుక్కోవడం లాంటివి చేసేవారు. కాని ఇప్పుడు ఈ గ్రీటింగ్ కార్డులు కనుమరుగయ్యాయి. విద్యార్థులు, యువత, పెద్దవాళ్లు ఎవరూ గ్రీటింగ్ కార్డులను వినియోగించడం లేదు. గ్రీటింగ్ కార్డులకు ఒకప్పుడు ఉన్న క్రేజ్ ఇప్పుడు కనిపించకుండా పోతోంది. స్నేహితులు, బంధువుల ఇంటింటికీ తిరిగి మరీ శుభాకాంక్షలు తెలిపి గ్రీటింగ్ కార్డులు ఇచ్చేవాళ్లు. కాని ఇప్పుడు ఆ సాంస్కృతికి తెరపడింది. ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్లు అందరి అరచేతుల్లోకి వచ్చే



గ్రీటింగ్ కార్డులు కొనుగోలు చేస్తున్న చిన్నారి

సరికి గ్రీటింగ్ కార్డులు కనమరుగయ్యాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా కొత్త సంవత్సరం శుభాకాంక్షలు ఫోన్‌లలోనే తెలియజేస్తున్నారు. ఎలాంటి సమాచారమైనా, శుభాకాంక్షలైనా వాట్సాప్, ఫేస్‌బుక్‌లతో షేర్ చేసుకుంటున్నారు. ఆనందాలను పంచుకుంటున్నారు. సెకన్లలో సోషల్ మీడియా మెస్సేజ్‌లు ఒకరినుంచి మరొకరికి చేరుతుండడంతో గ్రీటింగ్‌కార్డుల వినియోగం పూర్తిగా తగ్గిపోయింది.

గ్రామాల్లోకి పాశ్చాత్య సంస్కృతి

న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా యువత పాశ్యత్య సంస్కృతికి అలవర్చుకున్నారు. అర్ధరాత్రి కేక్‌లు కట్‌చేయడం, మద్యం సేవించడం, లేట్‌నైట్ డిన్నర్లు, డీజేలు, డ్యాన్సులు ఇలా గ్రామాల్లో న్యూ ఈయర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రోజురోజుకు సెల్‌ఫోన్ల వినియోగం పెరగడంతో గ్రీటింగ్‌కార్డులపై మోజు తగ్గిపోయింది. కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని దుకాణాలు కళకళలాడేవి. ప్రస్తుతం గ్రామాల్లో అక్కడక్కడ మాత్రమే ఇవి కినిపిస్తున్నాయి. గ్రామాల్లోకి సైతం ఇంటర్నెట్ సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో అందరూ సోషల్‌మీడియాను వినియోగిస్తున్నారు. 8 వ తరగతిలోపు ఉన్న విద్యార్థులు అక్కడక్కడ వీటిని ఉపయోగిస్తున్నారు. ఇంటర్మీడియట్, బీటెక్ ఇతర విద్యార్థులు విరివిగా సోషల్ మీడియాను వినియోగిస్తున్నారు.

న్యూస్‌బాక్స్

గట్టమ్మను దర్శించుకున్న భక్తులు



సమ్మక్క గద్దె వద్ద మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

ములుగు: మేడారం సమ్మక్క–సారలమ్మ దర్శనానికి వెళ్లే భక్తులు ఆదివారం మార్గ మధ్యలో జాకారం సమీపంలో కొలవుదీరిన గట్టమ్మ ఆలయంలో తొలిమొక్కులు చెల్లించారు. ఆదిదేవత గట్టమ్మతో పాటు పక్కనే ఉన్న సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద మొక్కులు చెల్లించారు.

సొసైటీ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డు

ములుగు: డిజిటల్ లావాదేవీలలో భాగంగా టీ వాలేట్ డిజితాన్ ముగింపు కార్యక్రమంలో జయశంకర్ జిల్లాకు చెందిన సీఎస్‌సీ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను అందించింది. ఈ మేరకు మండలకేంద్రానికి చెందిన డిజితాన్ ట్రైనర్ శ్రీనివాస్‌కు తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని జవహార్ ఆడిటోరియంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్‌రావు,భూపాలపల్లి టీఐటీఏ కెప్టెన్ పద్మభూషన్ డిజిథాన్ 100కే అవార్డును అందజేశారు. డిజిథాన్ బందానికి ఎక్సలెన్సీ సర్టిఫికేట్లు, మెమొంటోలను అందించారు. కార్యక్రమంలో ఈడిఎం శ్రీకాంత్, జిల్లా సీఎస్‌సి అధ్యక్షుడు హరిక్రిష్ణ, సభ్యులు యశ్వంత్, సాయిరాజ్, ప్రవీన్ రాజు, వెంకటేశ్వర్లు, మహేందర్, సంధాన్, రమేష్, బీమయ్య, కిరణ్, రామరావు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

లోకల్ వాయిస్

అర్హులకు న్యాయం చేయాలి



ములుగు: పహాణీ శుద్ధీకరణలో భాగంగా అర్హులైన రైతులకు ఈ పాస్ పట్టాలు జారీ చేయాలి. కొన్ని ప్రాంతాల్లో సర్వే నెంబర్‌లలో సమస్యలు వచ్చి చాలా మంది భూములను సర్వే చేయలేదు. అలాంటి భూములను ప్రత్యేకంగా సర్వే చేసి రైతులకు తగిన న్యాయం చేయాలి. అన్ని భూములను ఆన్‌లైన్ చేస్తున్న కారణంగా ఇప్పుడు కాకపోతే రైతులకు భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురు కావడం ఖాయం. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

–ఎండీ అమ్జద్‌పాషా, కాశిందేవిపేట

సమాచారం

ములుగు: మండల కేంద్రంలోని వంద పడకల ఏరియా ఆస్పత్రిలో ఉదయం 9గంటల నుంచి మధ్నాహ్నం 2గంటల వరకు ఓపీ సేవలుంటాయి. ప్రసూతి, ఎమర్జెన్సీ 24గంటల సదుపాయం ఉంటుంది. వార్డు డ్యూటీలో ఒకరు. ఓపీలో ముగ్గురు వైద్యులు ఉంటారు.

గ్యాస్ సమాచారం

హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఆదివారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సోమవారం ములుగు, వెంకటాపురం, గణపురం, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లోని పలు గ్రామాలకు సరఫరా ఉంటుంది. ఆన్‌లైన్ బుకింగ్ సెల్ 9666602345కి సంప్రదించాలి. ఇతర సమస్యలకు కార్యాలయంలో సంప్రదించాలి.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం: ఏటూరునాగారంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని టీడీపీ మండల అధ్యక్షుడు తిప్పనపల్లి సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టు రమేష్ అన్నారు. గ్రామ పంచాయతీ అధికారులకు సమస్యలను విన్నవించినా వారు పట్టించుకోకపోవడంతో ఆదివారం మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలకేంద్రంలో దుమ్ము, దూళి, చెత్తాచెదారం పేరుకుపోయి, పారిశుద్ధ్యం కొరవడిందన్నారు. సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రమణ, ఖాదర్, సిరాజ్, అజీజ్, డొంగిరి రాంనర్సయ్య, వెంకట్రావు, శ్రీను, రామ్మూర్తి, వీరస్వామి, శంకర్, కొండల్, గౌస్, రామారావు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

మంగపేట: మండలంలోని తిమ్మంపేట, చెరుపల్లిలో అక్రమంగా మద్యం విక్రయాలు జరుపుతున్న బెల్టు షాపులపై ఆదివారం రాత్రి ఎస్సై అరికూటి మహేందర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి రూ . 20 వేల మద్యం స్వాధీనం చేసుకున్నారు. చెరుపల్లికి చెందిన ముత్తినేని సంతోష్, కొమరోజు శ్రీధర్, తిమ్మంపేటకు చెందిన ఆక ఓంప్రకాష్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.





ఎంసీఏ
తిరుమల (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
హలో
మెహర్‌మహల్ (పస్రా)
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ
శ్రీ వెంకటేశ్వర(ఏటూరునాగారం)

న్యూస్ బాక్స్

షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



వివరాలు సేకరిస్తున్న అధికారులు

గోవిందరావుపేట: షార్ట్ సర్క్యూట్ కారణంగా బుస్సాపూర్‌లోని రైతు కూలీ ఊసం సదయ్య పూరిల్లు దగ్ధమైంది. సదయ్య తన భార్యతో కలిసి కూలిపనికి వెళ్లగా సాయంత్రం కూలిపని ముగించుకుని వచ్చేసరికి ఇంటి వద్ద హై ఓల్టేజీ విద్యుత్ సరఫరాతో షార్ట్‌సర్క్యూట్ అయ్యి మంటలు లేచాయి. ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు, టీవీ, పత్తి, బియ్యం, బట్టలు, ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. ఆదివారం ఉదయం ఆర్‌ఐ రాజునాయక్, వీఆర్‌ఓ కే.ముత్తయ్య పంచనామా నిర్వహించి రూ. 50 వేల ఆస్తి నష్టం జరిగినట్లు పేర్కొన్నారు.

సదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

పూరిల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన సదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకుడు పులుగుజ్జు వెంకన్న కోరారు. ఆదివారం సదయ్య కుటుంబాన్ని సీపీఎం నాయకులు పరామర్శించి, బాదితుడికి ప్రభుత్వం వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రామస్వామి, స్వరూప, సోమిరెడ్డి, సదానందం, మహేందర్, రజిత, సమ్మయ్య, ముత్తయ్య ఉన్నారు.

మృతుల కుటుంబాలకు సీతక్క పరామర్శ

ములుగురూరల్: మండలంలోని కన్నాయిగూడెంలో ఆదివారం సీతక్క పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఉప సర్పంచ్ కత్తె ఐలయ్య సోదరుడు కెత్తె రవీందర్ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రాయినిగూడెంలో గుమ్మడి సతీష్ కుటుంబానికి సీతక్క రూ.3 వేల ఆర్థిక సాయమందించారు. బండారుపల్లిలో టీడీపీ లీగల్ సెల్ కన్వీనర్ బాలుగు చంద్రయ్య తల్లి ఐలయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు. బండారుపల్లి సర్పంచ్ జంజిరా దేవయ్య అనారోగ్యంతో భాదపడుతుండగా అతని కలిసి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అల్లెం బుచ్చయ్య, జయపాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, రమేశ్, పూర్ణచందర్ ఉన్నారు.

రోడ్ల పక్కన కోళ్ల వ్యర్థాలు



వ్యర్థాలు పారబోస్తున్న నిర్వాహకులు

ములుగు: చికెన్‌సెంటర్ల నిర్వాహకులు రోజువారీగా కోళ్ల వ్యర్థాలను రోడ్డు వెంట పారబోస్తున్నారు. ములుగు–జంగాలపల్లి గ్రామాల మధ్య లీలా గార్డెన్స్ సమీపంలో జంగాలపల్లిలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఈ వ్యర్థాలను పారబోస్తుండడంతో తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఆ దారిలో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. మండలకేంద్రంలోని ఆదిత్య కళాశాల పక్కన సైతం వ్యాపారులు వ్యర్థాలను పారబోస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మేడారం మహా జాతర సందర్భంగా ఈ రోడ్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నా.. చికెన్ సెంటర్ల నిర్వాహకుల మాత్రం అవేమి పట్టించుకోవడం లేదు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి తగిన చర్య తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

హక్కు పత్రాలు ఇవ్వాలి



సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కమిటీ సభ్యులు

ములుగు: గట్టమ్మ ఆలయ భూమికి అటవీహక్కుల చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలను అందించాలని కోరుతూ ఆదివారం గట్టమ్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ములుగు సబ్ కలెక్టర్ గౌతమ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గట్టమ్మ ఆలయ భూములు రిజర్వ్‌ఫారెస్టు పరిధిలో ఉందని తెలిపారు. జీపీఎస్ మ్యాప్ ప్రకారం రెవెన్యూ, ఫారెస్టు హద్దులను ఏర్పాటు ఏర్పాటు చేసి హక్కు పత్రాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పూజారుల సంఘం సభ్యులు కొత్త లక్ష్మయ్య, సదయ్య, రాజు, మొగిలి పాల్గొన్నారు.

బిల్ట్ కార్మికుల దీక్షలకు వర్తక సంఘం మద్దతు

మంగపేట: బిల్ట్ కార్మికులు ఉద్యమానికి మంగపేట వర్తక సంఘం నాయకులు ఆదివారం సంఘీబావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు కొమరగిరి కేశవరావు మాట్లాడారు. 32 నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకుండా బిల్ట్ యజమాన్యం ఇబ్బందులకు గురిచేయడం క్షమించరానిదన్నారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు శిద్ధంశెట్టి వెంకటేశ్వర్లు, గఫార్‌ఖాన్, మాలాద్రి, జేఏసీ నాయకులు చాతరాజు చొక్కారావు, వడ్డెబోయిన శ్రీనివాసులు, వడ్లూరి రాంచందర్, పుసునూరి గణపతి, పప్పు వెంకట్‌రెడ్డి, శర్మ, రవి, మేడ లక్ష్మినారాయణ , కుర్బాన్‌అలీ కార్మికులు, వారి కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన కార్మికుడికి సన్మానం

పధవీ వరమణ పొందిన బిల్ట్ కార్మికుడు(క్లరికల్ స్టాఫ్ ఉద్యోగి) కోయల పురుశొత్తంను కార్మికులు రిలే నిరాహార దీక్షల వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ తోటి కార్మికులతో సోదరబావంగా కలిసి ఉంటు పధవీ వరమణ పొందిన ఆయన శేషజీవితం సుఖ సంతోషాలతో అనందంగా గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో క్లరికల్ లీడర్లు రాజిరెడ్డి, వనం వేణు, ఆనంద్, నూతరి నాగేశ్వర్రావు, విజెందర్, రాజెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



కండువా కప్పుతున్న ఖైసర్‌పాషా

ఏటూరునాగారం: వైఎస్సార్‌సీపీని యువత ఆకర్శిస్తోందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఖైసర్‌పాషా అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో పలువురు యువకులు పార్టీలో చేరారు. వారికి ఖైసర్ పాషా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచారన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలను చేపట్టి పేద ప్రజల ఇబ్బందులు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు. రాకేష్, హరిష్, మర్రి రాజు, కొండాయి సంతోష్, విష్ణు పార్టీలో చేరారు. రాజేష్, విజయ్, మనోజ్, మధు, వంశీ, సమ్మయ్య, సచిన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఏటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఆదివారం ఏటీఏ క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు ఆవిష్కరించారు. సున్నం హనుమంతరావు, కల్తీ నాగేశ్వరావు, లక్ష్మినారాయణ, నాగయ్య, రమేష్, సూర్యనారాయణ, బాలాజి, చిరంజీవి, కృష్ణారావు, భుజంగరావు, రామారావు, వీరాస్వామి, సతీష్, నాగేంద్రప్రసాద్, సుధాకర్ ఉన్నారు.

సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి

ములుగురూరల్: ముస్లిం నూరుబాషా దుదేకుల కులస్తులకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర నూరుబాషా రాష్ట్ర నాయకుడు ఎస్‌కే పత్తేమహ్మద్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని బొంద్రాయి ప్రాగణంలో ఆదివారం జరిగిన డివిజన్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దుదేకుల కులస్తులకు బీసీ(ఈ) సర్టిఫికేట్ అందించాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల హామి మేరకు ముస్లీంలకు 12 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అహ్మద్ పాషా, మౌళానా, ఖాజ, భాషుమియా, ఉస్మాన్, అబ్దుల్ల, సంజాన్, అక్బర్‌పాషా, హకీం, అఫ్జల్, చాందుపాషా, రాజసాహెబ్, సుల్తాన్‌పాషా, లాల్‌పాషా పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయాలు

మంగపేట: మండలంలో మద్యం వ్యాపారులు అధి క ధరలకు విక్రయాలు జ రిపి మందుబాబులను దోచుకున్నారు. డిసెంబర్ 31 కావడంతో మండలం లోని కమలాపురంలో మ ద్యం షాపు లేకపోవడంతో వ్యాపారులు లక్షల రూపాయల స్టాకును దిగుమతి చేసుకొని అధిక ధరలకు విక్రయించారు. శనివారం, ఆదివారం పోలీసులు బెల్టు షాపులపై దాడులు నిర్వహించి ఏడుగురిపై కేసు నమోదు చేయడంతో బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు నిలచిపోయాయి. దీంతో కమలాపురం, మంగపేట, తిమ్మంపేట, చెరుపల్లి, నర్సింహాసాగర్, మల్లూరు గ్రామాల నుంచి మద్యం ప్రియులు వందల సంఖ్యలో మంగపేట దుకాణం వద్దకు చేరుకొని మద్యం కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. దీంతో వ్యాపారులు రూ 30 పెంచి విక్రయాలు జరిపారు. మందు బాబులు ఆగ్రహం చెంది వ్యాపారులతో వాగ్వాదానికి దిగారు. ఏటూరునాగారం ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎక్సైజ్ పోలీసులు పట్టించుకోకపోవడంపై మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నూతన ఉత్సహంతో..



రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

ఏటూరునాగారం: నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునేందుకు ఏజెన్సీలోని యువల సిద్ధమయ్యారు. ఆదివారం మండలకేంద్రంలోని గ్రీటింగ్స్, రంగుల దుకాణాల వద్ద చిన్నారుల సందడి నెలకొంది. రకరకాల రంగులు, గ్రీటింగ్స్ కార్డులను కొనుగోలు చేయడానికి చిన్నారులు, యువత పోటీ పడుతుంది. బేకరి షాపుల వద్ద కేక్‌లను పోటీపడి ఆర్డర్ ఇచ్చారు. ఏజెన్సీలోని ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం(కే) మండలాల్లో నూతన సంవత్సర సంబరాల వాతావరణం నెలకొంది.

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన

వెంకటాపురం(కె): మండలపరిధిలోని బోదాపురంలో యువకులు గ్రామస్తులకు మరుగుదొడ్ల నిర్మిణాలపై ఉపాధిహామీ సిబ్బందితో వల్లి ధనలక్ష్మి, పూనెం కన్నమ్మతో కలిసి ఆదివారం అవగాహన కల్పించారు. బోదాపురం గ్రామానికి చెందిన యువకులు ఇంటింటికి తిరిగి మరుగుదొడ్ల నిర్మాణంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆదివారం గ్రామంలో ప్రజలకు అవగాహణ కల్పించిన అనంతరం సూమారు 20 మరుగుదొడ్ల నిర్మాణాలకు ముగ్గులు పోశారు. యువకులు కంతి ప్రశాంత్, పోడెం నాగారాజు, పూనెం రామారావు, ఆనంద్, వెంకటేశ్వర్లు తెల్ల మహేష్ ఉన్నారు.

ఇంటర్వ్యూ

ఎంపీడీఓ కొత్తూరి రాజేంద్ర ప్రసాద్

అంశం: ఓడీఎఫ్ పర్యవేక్షణ



వాజేడు:

ప్రశ్న: మండలంలో స్వచ్ఛభారత్ ఎలా కొనసాగుతోంది?

జవాబు: స్వచ్ఛమిషన్‌లో భాగంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాం. ఒక్కో గ్రామానికి ఒక్కో కమిటీ వేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం.

ప్రశ్న: ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి.

జవాబు: మండలవ్యాప్తంగా ఇప్పటి వరకు 2 వేల దరఖాస్తులు వచ్చాయి.

ప్రశ్న: మండలంలో ఎన్ని కుటుంబాలున్నాయి. ఎన్ని మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి?

జవాబు: మండలవ్యాప్తంగా 7908 కుటుంబాలుండగా 1691 కుటుంబాలకు మరుగుదొడ్లు ఉన్నాయి.

ప్రశ్న: మిగితా నిర్మాణాలు ఎలా ఉన్నాయి?

జవాబు: మిగతా 6217 కుటుంబాల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా 2 వేల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మిగతావారికి అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పర్యటిస్తున్నారా

జవాబు: ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పర్యటిస్తూ మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మండలాన్ని ఓడీఎఫ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నాం.

అమెరికాకు నిహారిక

యూఎస్ఏ ఫెలోషిప్‌నకు ఎంపిక

- ప్రపంచ వ్యాప్తంగా పోటీ..
- భారత దేశం నుంచి నలుగురికే అవకాశం
- తెలంగాణ రాష్ట్రం నుంచి ఒకే ఒక్క ఉపాధ్యాయురాలు
- జనవరి 3 నుంచి మే 14 వరకు అమెరికాలో శిక్షణ

కాళోజీసెంటర్ : వరంగల్ రూరల్ గీసుకొండ మండలం గొర్రెకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న తౌటం నిహారికకు అరుదైన అవకాశం లభించింది. అమెరికా ప్రభుత్వం 2011 నుంచి ఫుల్ బ్రైట్స్ కమిషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు స్కాలర్‌షిప్స్ అండ్ ఫెలోషిప్స్ అందజేస్తోంది. యునైటెడ్ స్టేట్స్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ అఫైర్స్ (ఈఎల్ఏ), ఇంటర్నేషనల్ రిసెర్చ్ ఎడ్యుకేషన్(ఐరెక్స్) ద్వారా ఇంటర్నేషనల్ లీడర్‌షిప్ ఇన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం(ఐఎల్ఈపీ)ఫర్ గవర్నమెంట్ టీచర్స్ అనే కార్యక్రమం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులను ఎంపిక చేస్తారు. దేశ వ్యాప్తంగా నలుగురు ఎంపిక కాగా అందులో తెలంగాణ నుంచి గొర్రెకుంట పాఠశాల ఉపాధ్యాయురాలు ఉన్నారు.

ఎంపిక విధానం..

ప్రభుత్వ ఉపాధ్యాయులకు కనీసం 15 సంవత్సరాల బోధన అనుభవం ఉండాలి. లాంగ్వేజీ ఉపాధ్యాయులు మినహా అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు అర్హులు. ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు (http://www.usief.org.in/fellowships/FIC-International- Leaders-in-Education-program. aspx) వెబ్‌సైట్ లాగిన్ అయితే సుమారు 25 ఆన్‌లైన్ ప్రశ్నలు ఉంటాయి. వీటికి 250 నుంచి 2000 పదాల వరకు రాయాలి. ప్రశ్నలు బోధన పద్ధతులు, పాఠ్యాంశ ప్రణాళిక, బోధన నిబంధనలు, కరెంట్ ఎఫైర్స్, సామాజిక అంశాలు, ఇన్నోవేటివ్ ఎడ్యుకేషన్ మెథడ్స్, ఎడ్యుకేషనల్ టెక్నాలజీ తదితర అంశాలపై ప్రశ్నలకు ఆన్‌లైన్‌లో సమాధానాలు రాయాల్సి ఉంటుంది.



నిహారికను సన్మానిస్తున్న ఎంఈఓ

నిహారికకు ఘన సన్మానం

ఫెలోషిప్‌కు ఎంపికైన ఉపాధ్యాయురాలు నిహారికను గీసుకొండ ఎంఈఓ సుజన్‌తేజ, హెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు. మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎంఈఓ ఆకాంక్షించారు. నిహారిక గతంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కూడా ఎంపికైంది.

పరీక్ష ద్వారా ఎంపిక...

2017 మార్చిలో ఆన్‌లైన్‌లో పరీక్ష జరిగింది. ఫలితాలు మే నెలలో వెలువడ్డాయి. ఇందులో ప్రాథమికంగా ఎంపికైన ఉపాధ్యాయులకు అమెరికా కన్సలేట్, ఎంబసీలో ఇంటర్వ్యూ జరిగింది. ఇంటర్వ్యూ బోర్డులో దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లతోపాటు అమెరికాకు చెందిన ఒక ప్రతినిధి ఉన్నారు. ఇంటర్వ్యూలో 20 రాష్ట్రాల నుంచి ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వీరిని టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్(టోఫెల్)కు అనుమతించారు. టోఫెల్ పరీక్ష కోసం అమెరికా ప్రభుత్వం ఒక్కో ఉపాధ్యాయుడిపై 170 డాలర్లు (రూ.11,050) ఖర్చు చేసింది. ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ, టోఫెల్ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రపంచ వ్యాప్తం గా 64 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు.



అమెరికాలో ఐదు నెలల శిక్షణ..

ప్రపంచ వ్యాప్తంగా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ 2018 జనవరి 3 నుంచి మే 14 వరకు అమెరికాలో అన్ని వసతులతో కూడిన శిక్షణ ఇస్తారు. దీనికోసం అమెరికా ప్రభుత్వం ఒక్కో ఉపాధ్యాయుడిపై 25,000 డాలర్లు (రూ.16,25,000) ఖర్చు చేస్తుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ, నాగాలాండ్, మేఘాలయ, కేరళ రాష్ట్రాల నుంచి ఎంపికైన వారికి ఆయా ప్రభుత్వాలు వేతనంతో కూడిన సెలవులను మంజూరు చేశాయి. అయితే తెలంగాణకు చెందిన ఉపాధ్యాయురాలికి మాత్రం ఇక్కడి సర్కారు నుంచి ప్రోత్సాహం కరువైంది. పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపినా ప్రభుత్వం నుంచి తగినంత సహకారం రాకపోవడంపై నిహారిక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రయ్.. రయ్..

నేటి ఆధునిక కాలంలో చాలామంది విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు ఆసక్తి చూపుతున్నారు. పని నిమిత్తం బయటకు వెళ్లాలన్నా.. బజారుకు వెళ్లి సరుకులు తీసుకురావాలన్నా.. చాలామంది వాహనాలపైనే ఆధారపడుతున్నారు. నేటికాలంలో ప్రతి ఇంటిలో ఏమున్నా.. లేకున్నా.. మోడల్ కారు, ద్విచక్రవాహనం ఉండాలని కోరుకుంటున్నా రు. అవి ఇంటి ముందు ఫ్యాన్సీగా కనిపిస్తే చాలని భావిస్తున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు రహదారులపై రయ్..రయ్ అంటూ దూసుకుపోయే కార్లు, బైక్‌ల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు.





కుర్ర కారు జోరు

- న్యూ ఇయర్ న్యూబైక్స్
- సరికొత్త మోడళ్లతో కార్ల పరుగులు
- రోజురోజుకూ పెరుగుతున్న వాడకం

షోరూంలకు మంచికాలం..

వరంగల్ నగరంలో నూతన సంవత్సర వేడుకల్లో అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు యువత ఉత్సాహం కనబరుస్తున్నారు. న్యూ ఇయర్ నూతన బైక్స్, ఆకర్షణీయమైన మోడల్స్‌లో కారు కొనాలని అందరిమదిని తొలిచేస్తోంది. గత కొద్దినెలలుగా కార్ల అమ్మకాలు జోరుగా పెరిగి పోతున్నాయి. ఇందుకు ప్రధానంగా వడ్డీ రేట్లు దోహదపడుతున్నాయి. కారును కొనుగోలు చేయాలనుకునే వారిలో దాదాపు 80 శాతం మంది లోన్‌కే ప్రాధాన్యమిస్తున్నారు. కారు రుణంపై వడ్డీ రేటు 9 శాతం స్థాయిలో ఉండడం అటు పరిశ్రమకు, ఇటు కస్టమర్లకు ప్రయోజనం కలిగిస్తున్న అం శం. డిసెంబర్ మొదటి నుంచి 30 వరకు కార్ల కంపెనీల అమ్మకాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. గత ఏడాది కంటే ఈ ఏడాది ఇదే నెలలో నమోదైన అమ్మకాల ఎక్కువగా ఉన్నాయి. మారుతి, టోయోటా మహీంద్రా హ్యుందాయ్, ఫోర్డ్ ఆఫర్ల కారణంగా ఆశించిన స్థాయిలో విక్రయించామని, మంచి వృద్ధి నెలకొందని షోరూం నిర్వాహకులు చెబుతున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా మరింత అమ్మకాలు పెరిగే అవకాశాలున్నాయని తెలుపుతున్నారు.

ఖిలా వరంగల్ :

న్యూ ఇయర్ సందర్భంగా ఒకటో తేదీనే కొత్త కార్లు, ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసేందుకు చాలా మంది ముందస్తు బుకింగ్ చేసుకున్నారు. యువత అభిరుచికి అనుగుణంగా కంపెనీలు కొత్తకొత్త మోడల్స్ డిజైన్లను మార్కెట్‌లోకి తీసుకొచ్చాయి. ఇందులో ఎక్కువగా రూ.2.50 లక్షల నుంచి 10 లక్షల లోపు కార్లు, రూ. 50 వేల నుంచి రూ.2 లక్షల వరకు మోడల్స్ బట్టి బైక్‌లను అందుబాటులో ఉంచారు. వీటిలో స్పోర్ట్స్ బైక్‌లకు ఎక్కువ క్రేజీ ఉంది. ఒకప్పుడు పట్టణ రోడ్లపైనే పరుగులు పెట్టే ఈ బైక్‌లు ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కూడా హంగామా చేస్తున్నాయి. టీవీఎస్, డ్యూక్ (కేటీఎం కంపెనీ)రాయల్ ఎన్‌ఫీల్డ్, సీబీ జెడ్, పల్సర్ 125, 150, 200 ఆర్ఎస్ స్పోర్ట్స్ బైక్‌లపై అన్ని వర్గాల యువత మోజు పడుతోంది.



పాత వాహనాలకు గుడ్‌బై..

మార్కెట్‌లోకి కొత్త బైక్, కార్లు వచ్చాయంటే వినియోగదారులు, యువత పాత వాహనాలకు గుడ్‌బై చెబుతున్నారు. అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకట్టుకునేందుకు కంపెనీలు ఆకర్షణీయమైన ఆఫర్లతో కొత్త వాహనాలను మార్కెట్‌లోకి తీసుకొస్తున్నారు. తక్కువ వడ్డీరేట్లతో ఫైనాన్స్ సౌకర్యం, ఇన్సూరెన్స్ వారెంటీలతో కంపెనీలు హోరెత్తిస్తున్నాయి.

కొత్త ఫీచర్లు.. కొత్త మోడళ్లు..

కాలానికి అనుగుణంగా ప్రజలు పోటీ పడుతున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ, డిగ్రీ, పీజీ, ఇతర టెక్నికల్ కోర్సులు చేసే విద్యార్థులు, యువత, మధ్య వయస్సు వారు కొత్త ఫీచర్లు, కొత్త మోడళ్లు, రివ్వున దూసుకుపోయే వాహనాలపై దృష్టి సారిస్తున్నారు. స్పోర్ట్స్ బైక్‌లు ఎన్ని వచ్చినా దేశీయంగా కొన్ని కంపెనీల బైక్‌లు, కార్లు అగ్రగామిగా నిలుస్తున్నాయని పలువురు షోరూం యజమానులు చెబుతున్నారు. యువతను వాహనప్రియులను ఆకట్టుకునేందుకు మార్కెట్‌లోకి అనేక రకాల మోడల్స్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి.



2017 డిసెంబర్ 1 నుంచి 30 వరకు రిజిస్ట్రేషన్ అయిన వాహనాల వివరాలు జిల్లాల వారీగా..

అన్నిరకాల వాహనాలు	వరంగల్ రూరల్	జనగామ	మహబూబాబాద్	భూపాలపల్లి	వరంగల్ అర్బన్
మోటార్‌సైకిళ్లు	1510	703	692	776	721
కారు	215	27	34	38	31
ఆటోలు	98	19	25	22	15
గూడ్స్ హెచ్‌జీవి	42	3	2	4	26
గూడ్స్ ఎల్‌జీవి	33	16	19	18	21
మోటార్ క్యాబ్	22	11	6	8	6
మాక్సి క్యాబ్	4	3	1	2	1
మొత్తం సంఖ్య	1924	782	729	868	821



మేడారం జాతరలో అమ్మవార్ల గద్దెల వద్దకు వెళ్తున్న భక్తులు



పోటెత్తారు..

మేడారం జాతరకు భక్తులు భారీగా వస్తున్నారు. ఆదివారం వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 20 వేల మంది తరలివచ్చారు. తొలుత వారు జంపన్నవాగులో ఏర్పాటుచేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద స్నానాలు చేశారు. తర్వాత సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లపాపలను చల్లంగా చూసి కోరిన కోర్కెలు నెరవేర్చాలని భక్తి శ్రద్ధలతో వేడుకున్నారు. కాగా, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాలాజీ, తాడ్వాయి ఎస్సై కరుణాకర్‌రావు పోలీసు సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.

-ఎస్ఎస్ తాడ్వాయి



గద్దెల వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు



జాతరలో పిండివంటలు చేసుకుంటున్న భక్తులు



మేకపోతుకు బెల్లం శాక పోస్తున్న భక్తులు



మేడారంలో ఎత్తు బంగారం (బెల్లం) ఇస్తున్న భక్తులు



మనసారా మొక్కుతున్న యువతి